కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 299 విశాఖపట్నం, 15 సెప్టెంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## టీడీపీ-జనసేన పొత్తు ఖరారు చేసిన పవన్‌కళ్యాణ్



ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును ఇవాళ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు బాలకృష్ణ, నారా లోకేష్ కలిశారు. దాదాపు 40 నిమిషాల భేటీ తర్వాత బయటికి వచ్చిన పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యంగా వచ్చే ఎన్నికల్లో పొత్తులపై పవన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. బీజేపీతో సంబంధం లేకుండా టీడీపీతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు.

ఇన్నాళ్లూ టీడీపీ,జనసేన కలిసి ఉన్నాయా లేదా అని తాను ఇన్నాళ్లూ ఆలోచిస్తున్నా అన్నారు. కానీ ఇప్పుడు తాను ఎన్డీయేలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ చేయాలన్నది తన కోరిక అన్నారు. బీజేపీ దీనిపై ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియదన్నారు. అరాచకాన్ని అడ్డుకోవాలంటే విడివిడిగా పోటీ చేస్తే పనిచేయదని, సమిష్టిగానే ఎదుర్కోవాలన్నారు. వైసీపీ దుష్టపాలనను ఏపీ ప్రజలు తీసుకోలేరన్నారు.

(మిగతా 2లో)

## సనాతన ధర్మం అంతానికి కుట్ర చేస్తారా ?

### విపక్షాలపై విరుచుకుపడ్డ మోదీ



ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మధ్యప్రదేశ్ లోని బినాలో ఎన్నికల సభలో పాల్గొన్నారు. రూ.45 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. బినాలో రోడ్‌షో నిర్వహించారు మోదీ. విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మోదీ.. భారతీయులకు ఎంతో పవిత్రమైన సనాతన ధర్మాన్ని అంతం చేయడానికే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఇప్పటివరకు ఇండియా కూటమికి నేత లేడని విమర్శించారు. దేశ ప్రజలను విడగొట్టడమే లక్ష్యంగా విపక్ష నేతలు పనిచేస్తున్నారని మండిపడ్డారు మోదీ.

గురువారం (సెప్టెంబర్ 14) మధ్యప్రదేశ్‌లోని బినాలో రిమోట్ బటన్‌ను నొక్కి రూ.50,700 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ సందర్భంగా సనాతన ధర్మ వివాదంపై విపక్ష కూటమి భారత్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సనాతన ధర్మాన్ని విచ్ఛిన్నం చేయాలని విపక్షాల ఇండియా కూటమి కోరుకుంటోందని అన్నారు. అవినీతిని అరికట్టడం, దేశ అభివృద్ధితో సహా భారతదేశంలో విజయవంతమైన జి20 సదస్సును

(మిగతా 2లో)

## మెరుగైన వైద్య సేవలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, డాక్టర్. ఎన్.ఎస్. రాజు నేతృత్వంలో ప్రతి నెల రెండవ గురువారం బీపీ, షుగర్ ఉచిత వైద్య సేవలు శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు నిర్వహించబడును. ఈనెల బీపీ, షుగర్ తనిఖీలు డాక్టర్. సూర్య తేజ గారి పర్యవేక్షణలో రోగులను పరీక్షించి, తగిన సలహాలు సూచనలు ఇస్తూ, వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

## పోలీసు శాఖలో కారుణ్య నియామకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసుల పిల్లలకు కారుణ్య నియామకాల్లో భాగంగా ఇద్దరు కు టైపిస్టు లుగా ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అందజేశారు. ఏఎస్సై పి.జగత్ రాయ్, సీలేరు పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ, తేది.11.02.2023 న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకం లో భాగంగా అతని కొడుకు పి.పరశురామ్ కు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు

(మిగతా 2లో)

## నగరానికి అత్యున్నత స్థాయి పోలీస్ అధికారి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఉద్యోగస్థాయికి విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌ను ఉన్నతీకరించారు. ఈ పోస్టులో తొలి అధికారిగా రవిశంకర్ అయ్యన్నార్ నేడు బాధ్యతలు స్వీకరించారు. నగర శాంతిభద్రతల విషయంలోనూ, రాజధాని స్థాయికి పెరగవలసిన ట్రాఫిక్ వగైరా నూతన ప్రణాళికల కొరకు సమర్థుడైన అధికారిని నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి గతంలోనే తెలియజేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అదనపు డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఎ.రవిశంకర్ విధినిర్వహణలో ఎంతో పేరుగాంచారు. ఖచ్చితమైన చట్టపాలకుడుగా ఆయనకు పేరుంది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కూడా

(మిగతా 2లో)

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కృష్ణబాబు



**విజయనగరం:** ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం విజయనగరం విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధర్ రెడ్డి, జేసీ మయూర్ అశోక్‌లతో కలిసి గురువారం వైద్య కళాశాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి తొలుత సందర్శించనున్న స్కిల్ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్, లెక్చర్ హాలు-1, 2లను పరిశీలించారు. అక్కడ జరిగిన

(మిగతా 2లో)

## నేటి నుండి కళాభారతిలో 'వైశాఖి నృత్యోత్సవం'



**విశాఖసిటీ, (విశాఖ సమాచారమ్):** నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ(ఎన్ఎండీఏ) ఆధ్వర్యంలో 15వ తేదీ శుక్రవారం సాయంత్రం నుంచి 17 తేదీ ఆదివారం వరకూ మూడు రోజుల పాటు రోజూ సాయంత్రం ఆరుగంటల నుంచి కళాభారతి ఎ.సి. ఆడిటోరి యంలో ఎన్ఎండీఏ అధ్యక్షులు విక్రంగౌడ్ తెలియజేశారు. నాట్య రంగంలో 23 వసంతాల విశేషానుభవం, ఐఎస్ఓ 9001-2015 ప్రమాణాల యోగ్యతాపత్రం కలిగిన ఈ సంస్థ జయకేతనాలకు మూల కారణం పని రాక్షసుల సమష్టి కృషి. ఏటా క్రమం తప్పకుండా (2020, 2021సం.లలో కోవిడ్/లాక్‌డౌన్ కారణం మినహా) సెప్టెంబరులో ఈ ఉత్సవ మహా క్రతువు నిరాఘాటంగా నిర్వహించడం వరుసగా ఇది 15వ ఏడాది. ఏటా క్రమం తప్పకుండా (2020, 2021సం.లలో కోవిడ్/లాక్‌డౌన్ కారణం మినహా) సెప్టెంబరులో ఈ ఉత్సవ మహా క్రతువు నిరాఘాటంగా నిర్వహించడం వరుసగా ఇది 15వ ఏడాది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విశాఖను పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దడంలో నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ (ఎన్ఎండీఏ) నిర్వహించిన పాత్ర అనితర సాధ్యం.

ఆంధ్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌లో నటన, దర్శకత్వ శాఖలలో సుశిక్షితుడై, కూచిపూడి డ్యాన్స్ మాస్టర్ డిగ్రీ (ఎం.ఎ.) పూర్తి చేసిన యువకుడు బత్తిన రంగ విక్రమ్ కుమార్ ఈ ఉత్సవాల కేంద్రబిందువు. తల్లిదండ్రులు వెంకటపతిరాజు, కస్తూరిభాయి ఏ ఉద్దేశంతో పెట్టారోగాని ఆ పేరుకు తగ్గట్టు తాను రంగస్థల కళల్లో పట్టు వదలని విక్రమార్కుడే. ప్రదర్శనా కళపట్ల అంకితభావాన్ని జీవన విధానంగా మలచుకున్నాడు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి లాంటి కంప్యూటర్ హార్డ్‌వేర్, స్పేర్‌పార్ట్స్ వ్యాపార రంగంలో ఒక స్థాయికి చేరుకున్నా వదులుకొని నాట్యరంగంలో లక్ష్యసాధన దిశగా అడుగులు వేసిన ఒక్కగానొక్క కొడుకు నిర్ణయానికి అమ్మ, నాన్న, అర్ధాంగి వరలక్ష్మి అడ్డు చెప్పలేదు. అడుగుపెట్టిన ఏరంగంలోనైనా ఆటుపోట్లన్నీ తట్టుకొని, సవాళ్లను అధిగమించి, నిలదొక్కు కోగలిగితే కలల తీరాన్ని చేరుకోగలమని తానిప్పుడు రుజువు చేశాడు. వైశాఖి పేరిట అఖిలభారత శాస్త్రీయ నృత్య సంరంభం నిర్వహణ ద్వారా అంతర్జాతీయంగా భిన్నరంగాల్లో జయకేతనం ఎగురవేస్తున్న విశాఖపట్నం సాంస్కృతిక చరిత్ర పుటల్లో మరో సువర్ణాధ్యాయం.

ఎంతో మేథోమదనం జరిగాక చరిత్రలో శాశ్వితంగా నిలిచిపోయేలా ఈ నృత్యోత్సవాలకు వైశాఖీ అనే పేరును ఖరారు చేశారు. 2008 సెప్టెంబరులో అప్పటి విశాఖ నగర మేయర్ పులుసు జనార్ధన రావు లాంఛనంగా జ్యోతి వెలిగించి ఈ దేదీప్యమాన ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కాల క్రమేణా నాట్యరంగ మేరునగధీరులంతా వైశాఖీ వైదికపై ప్రదర్శనకు విశాఖపట్నం చేరుకోవడంపై దేశం నలుచెరగులా చర్చనీయాంశమౌతూ మౌత్ క్యాంపెయిన్ బాగా వచ్చింది. కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడెమీ, ఐసీసీఆర్ వంటి జాతీయ ప్రామాణిక సంస్థలతోపాటు, తెలంగాణ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ, ఒడిషా ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ 2023 వైశాఖీ నృత్యోత్సవాలకు సహకారాలందిస్తున్నాయంటే ఉత్సవ నాణ్యత, సంస్థ నిబద్ధత, ఖచ్చితత్వం ఇట్టే అర్థమౌతుంది.

ఉత్సవ ప్రదర్శనల క్రమం ఇదీ ... (ఇన్సెర్ట్ బాక్స్) 15-09-2023 (శుక్రవారం, సా. 6:30 గం. నుండి)

క్రమం నాట్య రీతి- కళాకారులు/ సంస్థ/విశిష్ఠత ప్రాతినిధ్య ప్రాంతం

1. కథక్ 'పద్మశ్రీ' అవార్డు గ్రహీతలు నళిని & కమలిని న్యూ ఢిల్లీ. 2. కూచిపూడి-'నాట్యశ్రీ' అవార్డు గ్రహీత గీతా నారాయణ్ ఆంధ్రప్రదేశ్. 3. భరతనాట్యం. 'ఆచార్య చూడామణి' రోజా కన్నన్ & బృందం తమిళనాడు. 4 కూచిపూడి తెన్నేటి శ్రావణి. యు.ఎ.ఇ.(దుబాయి). 5. మోహినీయాట్టం శ్రీ ముద్ర కళా గురుకులం కేరళ. 6. పురస్కారాలు నళిని & కమలిని (కథక్/న్యూ ఢిల్లీ). జీవన సాఫల్య జాతీయ పురస్కారం. 7.గీతా నారాయణ్ (కూచిపూడి/ఏపీ). జాతీయ యువ పురస్కారం. 8. రోజా కన్నన్ (భరతనాట్యం/తమిళనాడు) వైశాఖీ ఎక్సలెన్స్ అవార్డు. 9. తెన్నేటి శ్రావణి (కూచిపూడి/దుబాయి) జాతీయ యువ పురస్కారం. 10. చిత్రా సుకుమారన్ (మోహినీయాట్టం/కేరళ) వైశాఖీ నాట్యశ్రీ జాతీయ అవార్డు

16-09-2023 (శనివారం, సా. 6:30 గం. నుండి) క్రమం నాట్య రీతి కళాకారులు/సంస్థ/విశిష్ఠత ప్రాతినిధ్య ప్రాంతం.

1. కథక్ డా. ఉమా రేలే & నలంద బృందం. మహారాష్ట్ర. 2. పేరిణి నృత్యం డా. కళాకృష్ణ బృందం తెలంగాణ. 3. కూచిపూడి. 'నాట్యశ్రీ' అవార్డు గ్రహీత

(మిగతా 2లో)

BREWING INTELLECTUAL AND NEO DEVELOPMENT SOCIETY FOR UJJWAL WOMEN
BINDU
BINDU
WOMEN
ENTREPRENEURS SOCIETY
Conducting
MEGA LOAN MELA & EXPO
Loan Mela Benefits
• State and Central Subsidy Schemes
• Stand up India, Mudra Business Loans
• SC/ST Special Schemes
• MSME Loans

We are providing Bank Willing
Expo Benefits
• Networking
• 1000 Entrepreneurs Walk-Ins
• Business Promotion & Sales
Hurry up Reserve your stalls
For Stalls bookings
Hima Bindu : 901 4444 649
Date: 30th September '2023
Place: Vuda Childrens Arena, Siripuram, Visakhapatnam

# కొట్టుకొస్తున్న వేలాది శవాలు

## లిబియా విలయంలో 20వేల మంది మృతి

జలప్రళయంతో లిబియాలో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. సముద్రంలో గల్లంతైన వారిలో.. వందల సంఖ్యలో మృతదేహాలు తీరానికి కొట్టుకొస్తున్నాయి.

డెర్నా: ఆఫ్రికా దేశం లిబియాలో డేనియల్ తుపాను సృష్టించిన జల విలయం పెను విషాదాన్ని మిగిల్చింది. మెరుపు వరదల ధాటికి వేల మంది కొట్టుకుపోగా.. ఇప్పుడు ఆ మృతదేహాలు తీరానికి కొట్టుకొస్తున్నాయి. ఈ ప్రళయంలో మొత్తంగా 20వేల మంది వరకు మృతిచెంది ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దొరికిన మృతదేహాల సంఖ్య 5వేలు దాటేసిన విషయం తెలిసిందే.

వరదల ధాటికి రెండు డ్యామ్‌లు కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. వరద కారణంగా వేల సంఖ్యలో ఇళ్లు తుడిచిపెట్టుకుపోయాయి. దీంతో ఎటు చూసినా శవాల దిబ్బలే కన్పిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు లిబియాలోని డెర్నా నగరంలో వీధుల్లో మృతదేహాలు గుట్టలుగా పడి ఉన్నాయి. ఇక ఈ వరద వేలాది మందిని సముద్రంలోకి ఈడ్చుకెళ్లింది. ఇప్పుడా మృతదేహాలు తిరిగి తీరానికి కొట్టుకొస్తున్నాయని స్థానిక మంత్రి ఒకరు తెలిపారు. దీంతో సముద్ర తీరం శవాల కుప్పగా మారింది.

ఇప్పటికే ఈ విపత్తులో 5,300లకు పైగా మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు. మొత్తంగా ఈ ప్రళయంలో 18వేల నుంచి 20వేల వరకు మృతి చెంది ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు డెర్నా మేయర్ అబ్దుల్‌మేనమ్ అల్ ఘైతి మీడియాకు తెలిపారు. డెర్నాలో మృతదేహాలను భద్రపరిచే పరిస్థితి లేకపోవడంతో ఇతర నగరాల్లోని మార్చురీలకు తరలిస్తున్నారు. వందల సంఖ్యలో వస్తున్న మృతదేహాలను సామూహిక ఖననం చేస్తున్నారు.మరోవైపు వరద తీవ్రత ఎక్కువగా ఉన్న డెర్నా నగరంలో సహాయక చర్యలు చేపట్టేందుకు తుర్కియే, యూఏఈ, ఈజిప్టు, ట్యునీషియా, ఖతార్ నుంచి సహాయక బృందాలు చేరుకున్నాయి. అయితే వరద కారణంగా రహదారులు కొట్టుకుపోవడంతో ఈ సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఇక, రోజుల తరబడి నీటిలో మృతదేహాలు ఉండటంతో అంటు వ్యాధుల ప్రబలే ముప్పు



పొంచి ఉందని డెర్నా మేయర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జలప్రళయం ధాటికి విలవిల్లాడిన డెర్నాలో చాలా కట్టడాలు 20వ శతాబ్దం మొదట్లో నిర్మించినవి కావడం గమనార్హం. అప్పట్లో అవి పర్యాటకంగా ఆకట్టుకునేవి కూడా. అయితే, గడాఫీ ప్రభుత్వం కూలిన తర్వాత ఆ ప్రాంతం అతివాద గ్రూపులకు కేంద్రంగా మారింది. దాంతో గతంలో ఈజిప్టు అక్కడ వైమానిక దాడులు నిర్వహించింది. ఆ తర్వాత హిఫ్తార్ బలగాలు దానిని స్వాధీనం చేసుకున్నాయి. 2011 తర్వాత అక్కడ పెద్దగా మౌలిక నిర్మాణాల కల్పన జరగలేదు. దెబ్బతిన్న డ్యామ్ ఒకదాన్ని 1970ల్లో నిర్మించారు. నేతల నిర్లక్ష్య వైఖరితో పెనునష్టం సంభవించినట్టు ఆరోపణలు వస్తున్నాయి.

### పంచాంగం

శుక్రవారం 15-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

తిథి : శు. పాడ్యమి పూర్తి
నక్షత్రం : ఉత్తర పూర్తి
వర్జ్యం : మ. 12.44 ల 02.30

## ఎంవివిని సన్మానించిన ముస్లీం మైనారిటీ నాయకులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 22 వార్డు అధ్యక్షులు మరియు ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ అయిన పీతల గోవింద్ ఆధ్వర్యంలో ఎంపీ మరియు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణకి ఘన సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం వివి సత్యనారాయణ ముల్లి అప్పారావు పీతల గోవింద్ మహిళా ప్రెసిడెంట్ అయిన ససికల ముస్లిం మైనార్టీ నాయకులు అయినా ఆంధ్ర యూనివర్సిటీ యూనియన్ అధ్యక్షులు ఖాదర్ బాబా నిజాముద్దీన్ ఖుదాభాష మరియు ముస్లిం సోదరి సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో 22వ వార్డు అనుబంధ సంఘ నాయకులు వైయస్సార్ కార్యకర్తలు సచివాలయం కన్వీనర్స్ గృహ సారథులు మరియు వైయస్సార్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## భారీ వర్షం..కారణంగా రన్‌వేపై జారిన విశాఖ- ముంబయి విమానం



ముంబయి: ముంబయి విమానాశ్రయంలో ప్రమాదం చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి ముంబయికి బయల్దేరిన వీఎస్ఆర్ వెంచర్స్‌కు చెందిన ఓ ప్రైవేటు విమానం ఇక్కడ ల్యాండ్ అవుతుండగా రన్‌వేపై జారి, పక్కకు దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణనష్టం నమోదు కాలేదని డీజీసీఏ తెలిపింది. ముంబయిలో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయని, 700 మీటర్లకు మించి దృశ్యగోచరత లేదని వెల్లడించింది. 27వ రన్‌వేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే రంగంలోకి దిగిన సహాయక సిబ్బంది విమానంపై నీళ్లు చిమ్ముతూ కనిపించారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## ఇరు వర్గాల గొడవ.. వివాదంలో మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ కుమారుడు



హైదరాబాద్: నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10లో ఓ పబ్ ఎదుట బుధవారం రాత్రి రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఓ యువతి విషయంలో ఇరు వర్గాలు ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో పాల్గొన్న ఓ వర్గంలో సిద్ధార్థ మాగ్నమ్ ఉండగా.. మరో వర్గంలో ఏపీ మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ కుమారుడు డేవిడ్ సవాంగ్ ఉన్నట్లు సమాచారం. పబ్‌లో వీరి మధ్య వివాదం తలెత్తినట్లు తెలుస్తోంది. కాసేపటి తరువాత బయటకు వచ్చి మద్యం మత్తులో ఇరు వర్గాలు పరస్పరం దాడులకు దిగినట్లు సమాచారం. ఈ ఘటనలో సిద్ధార్థ, డేవిడ్‌కు గాయాలయ్యాయి. దాడుల గురించి సమాచారం అందడంతో జూబ్లీహిల్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఇరువర్గాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. పోలీసులు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### టీడీపీ-జనసేన పొత్తు ఖరారు చేసిన పవన్ కళ్యాణ్

తనలాంటి వ్యక్తిని తెలంగాణ సరిహద్దుల్లో 200 మంది పోలీసుల్ని పెట్టి ఆపారంటే సామాన్యుడి పరిస్థితి ఏంటన్నారు. తనను కూడా రానివ్వడం లేదని, మొన్నటి దాకా తానే నిర్ణయం తీసుకోలేదని, కానీ ఇప్పుడు జనసేన-టీడీపీ కలిసి వెళ్తాయని ప్రకటించారు. ఇది తమ ఇద్దరి భవిష్యత్తుకు సంబంధించిది కాదని, ఏపీ భవిష్యత్తుకు సంబంధించిన అంశమన్నారు. ఏపీలో అన్ని వ్యవస్థల్ని దోచుకున్న వ్యక్తుల్ని ఎలా ఎదుర్కోవాలో తమకు తెలుసని పవన్ తెలిపారు.

జగన్ నీకు ఆరునెలలు మాత్రమే ఉన్నాయని, ఈ ఆరునెలల్లోనే ఏం చేసినా అనేది జగన్ మద్దతుదారులు గుర్తుంచుకోవాలని పవన్ సూచించారు. మీకు యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తామన్నారు. జగన్ కు మద్దతివ్వాలా లేదా అనేది వైసీపీ మద్దతుదారులు గుర్తుంచుకోవాలన్నారు. తాము అధికారంలోకి వస్తే ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. ఓ మాజీ సీఎంని మీరు రిమాండ్ లో కూర్చోబెట్టినప్పుడు మీ పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయన్నారు. బీజేపీ కూడా దీనికి కలిసి వస్తుందన్నారు.

చంద్రబాబుతో భేటీలో ఆయనకు ఇలాంటి దుస్థితి రావడం బాధాకరమని చెప్పానన్నారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశానన్నారు. తనకు ఎలాగో భద్రత లేదని, జైల్లోనూ చంద్రబాబుకు భద్రత లేదన్నారు. దీనిపై అమిత్ షా, ప్రధాని దృష్టికి తీసుకెళ్తానన్నారు. రేపటి నుంచి జనసేన-టీడీపీ ఉమ్మడి కార్యాచరణ ఎలా ఉంటుందో నిర్ణయిస్తామన్నారు. ఏపీ దుస్థితిని ఇరు పార్టీల నాయకులకు వివరించి వారిని ఎన్నికలకు సంసిద్ధం చేస్తామన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి పనిచేస్తామన్నారు. అలాగే ప్రధాని, గవర్నర్, అమిత్ షాలను కలిసి పరిస్థితి వివరిస్తామన్నారు. ఆ తర్వాత ఎలా పోటీ చేయాలన్న దానిపై ఆలోచిస్తామన్నారు. ప్రస్తుతం ప్రజలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమన్నారు.

### సనాతన ధర్మం అంతానికి కుట్ర చేస్తారా ?

ప్రధాని మోదీ ప్రస్తావించారు.

సనాతన ధర్మంపై ప్రధాని మోదీ గట్టిగా మాట్లాడారు.సనాతన.. ధర్మం స్ఫూర్తితో లోకమాన్య తిలక్ భారతదేశానికి స్వాతంత్ర్యం పోరాటం చేశారు.. దానితో గణేష్ ఆరాధనను ముడిపెట్టారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. నేడు అదే సనాతన వ్యవస్థను ఇండియా కూటమి నాశనం చేయాలనుకుంటోందని విమర్శించారు. భారతమాత ఒడిలో తమ తదుపరి జన్మను ఇస్తానని ఉరిశిక్ష పడిన వీరులు చెప్పే సనాతన శక్తి ఇదే. సనాతన్ సంస్కృతికి సెయింట్ రవిదాస్ గుర్తింపు. శబరి తల్లి గుర్తింపు ఏది. ఈ వ్యక్తులు ఇప్పుడు కలిసి ఆ సనాతనాన్ని ముక్కలు చేయాలనుకుంటున్నారు. దేశంలోని ప్రతి మూలలో ఉన్న ప్రతి సనాతనీ, ఈ దేశాన్ని ప్రేమించే వారు, ఈ దేశంలోని కోట్లాది మంది ప్రజలను ప్రేమించే వారు, అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. సనాతన వ్యవస్థను నాశనం చేయడం ద్వారా.. వారు దేశాన్ని 1000 సంవత్సరాలు బానిసత్వంలోకి నెట్టాలనుకుంటున్నారు. అయితే మనం కలిసి అలాంటి శక్తులను ఆపాలని ప్రధాని మోదీ సూచించారు.

జీ20 విజయవంతంగా నిర్వహించడం గురించి ప్రధాని మోదీ ప్రజలను ఆకట్టుకున్నారా లేదా అని.. జీ20 విజయానికి క్రెడిట్ ఎవరికి దక్కుతుందని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ఇది ఎవరు చేసారు.. ఈ పని ఎవరు చేసారు? ఇది మోదీ కాదు, మీరంతా చేస్తున్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల విజయం. ఇంతకు ముందు ఎక్కడా ఇలాంటి సంఘటన చూడలేదని అతిథులు చెప్పారు. అభివృద్ధి కోసం అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. పేదల కలలను నెరవేర్చాలి. మధ్యప్రదేశ్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుంది. అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు.

మధ్యప్రదేశ్‌ను భయం నుంచి విముక్తి చేశాం.. మధ్యప్రదేశ్‌ను ఏళ్ల తరబడి పాలించిన వారు రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదు. నేడు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నూతన భారతదేశం వేగంగా మారుతోందని.. ప్రతి గ్రామంలో పిల్లల పెదవులపై జీ20 ప్రస్తావన వచ్చిందన్నారు.

**ఒకవైపు ఇండియా కూటమిని దురహంకార కూటమి అని అంటూనే..**

మరోవైపు ప్రపంచాన్ని కలిపే సత్తా చాటుతోంది నేటి భారతదేశం. నేటి భారతదేశం ప్రపంచ మిత్రదేశంగా వెలుగొందుతోంది. మరోవైపు దేశంలో సమాజాన్ని చీల్చేందుకు కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇండియా కూటమిని అహంకార కూటమి అంటూ విమర్శించారు. తమ నాయకుడు ఖరారు కాకపోవడంతో నాయకత్వంపై కూడా గందరగోళం నెలకొంది. విపక్ష కూటమి సమావేశాలకు సంబంధించి, ముంబై సమావేశంలో.. దాని నాయకులు దురహంకార కూటమి ఎలా పని చేస్తుందో వ్యూహం చూడవచ్చన్నరు. దాని విధానం, వ్యూహాన్ని రూపొందించారని.. వారి రహస్య ఎజెండాను కూడా నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ అన్నారు.

**భారతీయ సంస్కృతిపై దాడి చేశారు..**

విపక్ష కూటమి భారతదేశ సంస్కృతిపై దాడి చేస్తోందని.. భారతీయుల విశ్వాసంపై దాడి చేయడమే వారి విధానమని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. వేలాది సంవత్సరాలుగా భారతదేశాన్ని ఏకం చేసిన ఆలోచనలు, విలువలు, సంప్రదాయాలను నాశనం చేయడమే ఈ దురహంకార కూటమి ఉద్దేశం.

ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, 'సనాతన్ స్ఫూర్తితో, అమ్మ అహల్యా బాయి హోల్కర్ ప్రతి మూలను సృష్టించారు. దేశం.. పని జరిగింది. మహిళల అభ్యున్నతి కోసం పని జరిగింది. ఈ అహంకార కూటమి ఆ శాశ్వతమైన విలువలను అంతం చేయాలనే సంకల్పంతో వచ్చింది. ఝాన్సీ రాణి తన ఝాన్సీని వదులుకోనని చెప్పి బ్రిటీష్ వారిని ఎదిరించడం సనాతన శక్తి. గాంధీజీ తన జీవితాంతం విశ్వసించిన సనాతన సంస్థ అని ప్రధాని అన్నారు. స్వామీ వివేకానంద స్ఫూర్తితో సమాజంలోని వివిధ దురాచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన సనాతన్ సంప్రదాయాన్ని భారత కూటమిలోని అహంకారపూరిత ప్రజలు అంతం చేయాలనుకుంటున్నారు.

### మెరుగైన వైద్య సేవలు

డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా వ్యాయామం చేయాలని, వేలకు ఆహార నియమావళి పాటించాలని, సమయానికి మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ సిబ్బంది పుండరీ. కాక్లయ్య గారు, సుమతి గారు, నాయుడు ప్రసాద్, రవి, అనూష, రత్న మరియు సంస్థ అధ్యక్షులు సూరాడ. అప్పారావు గారు పాల్గొన్నారు.

### పోలీసు శాఖలో కారుణ్య నియామకాలు

కార్యాలయం లో టైపిస్ట్ గా నియామకపు ఉత్తర్వులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు. ఏఎస్సై ఎల్.నూకరాజు మంప పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ తేది.23.03.2022 న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకం లో భాగంగా అతని కొడుకు ఎల్.సతీష్ కు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో టైపిస్ట్ గా నియామకపు ఉత్తర్వులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. కారుణ్య నియామకం క్రింద ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని, కష్టపడి పనిచేసి, మీ వృత్తికి, కుటుంబానికి న్యాయం చేయాలని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో అభివృద్ధి సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, పరిపాలన అధికారి శ్రీమతి బి.శారద, సూపరింటెండెంట్ విజయ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలు మహేంద్ర పాల్గొన్నారు.

### నగరానికి అత్యున్నత స్థాయి పోలీస్ అధికారి

ఆయన సేవలకు ఎంతో గుర్తింపు లభించింది.

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో ప్లాస్టిక్ సర్జన్‌గా రవిశంకర్ శ్రీమతి సుమితా శంకర్ పనిచేస్తున్నారు. కాస్మొటిక్ సర్జరీలో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన సుమితాశంకర్ బహుశా త్వరలోనే ప్రఖ్యాత కింగ్‌జార్జి ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీ విభాగ ప్రధానవైద్యులుగా బాధ్యతలు స్వీకరించవచ్చు.

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కృష్ణబాబు

ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఎక్కడా కూడా సమన్వయ లోపం లేకుండా సజావుగా కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. ముఖ్యమంత్రి వచ్చిన సమయంలో ఏ విధంగా స్పందించాలో ఎలాంటి విషయాలను వివరించాలో స్కిల్, హిస్టాలజీ ల్యాబ్ ఇన్‌ఛార్జిలు, సాంకేతిక సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి విద్యార్థులతో సమావేశం కానున్న లెక్చర్ హాలును పరిశీలించారు. ఎల్.ఈ.డి. స్క్రీన్లు, లైవ్ టెలికాస్టింగ్, సభా వేదిక ఏర్పాట్లను చూసి తగిన సూచనలు చేశారు. విద్యార్థులందరూ లెక్చర్ హాలు-1లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌కు కృష్ణబాబు సూచించారు. మరింత లైటింగ్ పెంచాలని చెప్పారు. ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడనున్న విద్యార్థులను ముందు వరుసలో కూర్చోబెట్టాలని ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు చెప్పారు. అనంతరం ఎగ్జిబిషన్, ప్రధాన ముఖ ద్వారం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధర్ రెడ్డి, జేసీ కె. మయూర్ అశోక్, విజయనగరం ఆర్డీవో సూర్యకళ, ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్.ఈ. అంకమ్మ చౌదరి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మలీల, డీఎం%డ%హెచ్వో భాస్కరరావు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

### నేటి నుండి కళాభారతిలో 'వైశాఖి నృత్యోత్సవం'

రూపా కిరణ్ హాంగ్‌కాంగ్. 4. చిత్రాంగద నృత్య విశారద నందితా బెనర్జీ పశ్చిమ బెంగాల్. 5. సంబల్‌పురి జానపద నృత్యం (జా) నృత్య మయూరి బృందం. ఒడిషా. 6.కూచిపూడి- తేజశ్రీ బత్తిన ఆంధ్రప్రదేశ్. 7.పురస్కారాలు- ఉమా రేలే (భరతనాట్యం/మహారాష్ట్ర) వైశాఖీ ఎక్స్‌లెన్స్ అవార్డు, కళాకృష్ణ (పేరిణి నృత్యం/తెలంగాణ) వైశాఖీ . జీవన సాఫల్య పురస్కారం, రూపా కిరణ్ (భరతనాట్యం/హాంగ్‌కాంగ్) వైశాఖీ జాతీయ యువ పురస్కారం, నందితా బెనర్జీ (చిత్రాంగద/ప.బెంగాల్). వైశాఖీ నాట్యశ్రీ జాతీయ పురస్కారం. మమత ఓఝా (సంబల్‌పురి జానపద నృత్యం /ఒడిషా). జాతీయ యువ పురస్కారం. తేజశ్రీ బత్తిన- వైశాఖీ జాతీయ యువ పురస్కారం.

17-09-2023 (ఆదివారం, సా. 6:30 గం. నుండి) క్రమం నాట్య రీతి కళాకారులు/సంస్థ/విశిష్టత ప్రాతినిధ్య ప్రాంతం 1. పేరిణి నృత్యం డా. కళాకృష్ణ-తెలంగాణ 2. మయూర్ భంజ్ ఛౌ- యు.సి. ప్రతిష్ఠన్ నౌగన్ ఒడిషా. 3. మోహినీయాట్టం- చిత్ర సుకుమారన్ కేరళ. 4. చండాలిక నృత్యనాటకం క్రాంతి కూచిపూడి నాట్యాలయ- తెలంగాణ 5. పురస్కారాలు- కె.వి. సత్యనారాయణ (కూచిపూడి/ఏపీ) వైశాఖీ జీవన సాఫల్య పురస్కారం. డా. ఖాజా వి. సుబ్రహ్మణ్యం (కూచిపూడి/ఏపీ) వైశాఖీ ఎక్స్‌లెన్స్ అవార్డు. కన్నం వి. రమణరావు (కూచిపూడి/ఏపీ)- వైశాఖీ ఎక్స్‌లెన్స్ అవార్డు. కె.వి. సత్యనారాయణ (కూచిపూడి/ఏపీ)- జీవన సాఫల్య పురస్కారం. క్రాంతి నారాయణ్ (కూచిపూడి/తెలంగాణ) జాతీయ యువ పురస్కారం. ప్రతిష్ఠన్ నౌగన్ (మయూర్‌భంజ్ ఛౌ/ఒడిషా) వైశాఖీ నాట్యశ్రీ అవార్డు ఉత్సవం అంటేనే విశిష్టతల సమాహారం. ప్రపంచవ్యాప్తంగా వస్తాదుల వంటి నాట్యరంగ నిష్ణాతులను ఏర్చికూర్చి ఏకత్రాటి మీదకి తెచ్చే భగీరథ ప్రయత్నం సాంస్కృతిక ప్రముఖుల మెదళ్లను తొలిచేసింది. విశాఖ పుడమిపై ఈ ప్రయోగాన్ని చేసిన ఆర్థికంగా చేతులు కాల్చుకున్నా సక్సెస్‌ఫుల్ ఫెస్టివల్ డైరెక్టర్ బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) అని పేరొచ్చింది. తన సాహసోపేత నిర్ణయాన్ని చూసి అప్పట్లో నుదురు చిట్లించినవాళ్లు, అడ్డంకులు సృష్టించినవాళ్లు, అనవసరంగా ఆడిపోసుకున్నవాళ్లూ ఇప్పుడు నిశ్చేష్టులై నోరెళ్లబెట్టక తప్పడంలేదు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఎదుర్కోవాల్సిన సవాళ్లు ఒకటా రెండా? అంతర్జాతీయంగా చోటు చేసుకునే అధునాతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ స్టేజ్ బ్యాక్ డ్రాప్, లైటింగ్, సౌండ్ అన్నింటిపైనా శ్రద్ధ చూపడం ఈ ఉత్సవాలకు ఒక తిరుగులేని కితాబు. కనురెప్పపాటులో హావభావాలు మారిపోతూ నవరసావిష్కారం చేసే ప్రదర్శనా కళల కాంతి నిర్వహణ ఓ కత్తిమీద సాము. నాట్య కళ ప్రదర్శనల వెలుతురునిర్వహణ ప్రాణప్రదంగా భావించే రుషిగా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన సాయి వెంకటేష్ పాత్ర ఎన్ఎండీఏ నృత్యోత్సవాలకు ఓ కలికితురాయి. ఆరు నెలల ముందే సిద్ధం చేసుకున్న ఉత్సవం ప్రణాళికాబద్ధంగా ఏ లోటుపాట్లూ లేకుండా జరపడానికి విక్రమ్ సాముగరిడీలు వర్ణనాతీతం.

ప్రదర్శనలు, పురస్కారాలకు, ఆతిథ్యం, కళాకారుల స్థాయికితగ్గట్టు రవాణా, బస, అభిరుచికి తగ్గ భోజన వసతులు సకాలంలో సమకూర్చడంలో సమష్టి కృషి ఉంది. వైశాఖి నృత్యోత్సవాలకోసం ఒక్కో ఏటా ఒక్కో తరహాలో ఉత్సవ ప్రాంగణ ముస్తాబు సరికొత్త శోభను సంతరించుకోవడం కళ, సాంస్కృతిక రంగం సర్వత్రా చర్చనీయమౌతుంది. మేళ తాళాలు, ముత్తైదువల స్వాగత సన్నాహాలతో ఆడిటోరియంలోకి అడుగిడింది మొదలు కళాకారులు, అతిథులు, ప్రేక్షకులు, సాంకతిక నిపుణులు, నిర్వాహకలు ఎన్నో అనుభూతులు మూటగట్టుకుంటారు. ప్రదర్శనకు ముందు కళాకారుల్ని, సంస్థల్ని పరియం చేసే వ్యాఖ్యాన సరళి, ప్రదర్శనానంతర విశ్లేషణా వాక్యాలు, అతిథి ప్రసంగాలు, అనుభూతుల వక్తీకరణ అద్భుతాలను ఆవిష్కరిస్తుంది. ప్రసార, ప్రచురణా మాధ్యమాలకు తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రామాణికమైన సోర్స్, నాణ్యమైన ఛాయాచిత్రాలు అన్నింటికీ తగిన ఏర్పాట్లను కమిటీల వారీగా అనుభవజ్ఞులు అంకితభావంతో చూసుకోవడం ఈ ఉత్సవం విశిష్టతల్లో ఒకటిగా దేశ విదేశాల్లో ఖ్యాతి గడించింది.

అద్భుత ప్రతిభాపాటవాలున్న శాస్త్రీయ నృత్యకారుల్ని ఒప్పించి వైశాఖి నృత్యోత్సవాల్లో భాగస్వాముల్ని చేయడం ఒకెత్తు. గీటురాయి వంటి నాట్య కళ నిపుణులకు వైశాఖీ నాట్యశ్రీ, పద్మభూషణ్ డాక్టర్ సరోజా వైద్యనాథన్ వైశాఖీ ఎక్స్‌లెన్స్ అవార్డు, వైశాఖీ జీవన సాఫల్య పురస్కారం, పద్మభూషణ్ డాక్టర్ సరోజా వైద్యనాథన్ యువ పురస్కారం వంటి బిరుదులిచ్చి అరుదైన గౌరవ సత్కారాలు చేయడం మరో ఎత్తు. ఏటా ఉత్సవాల స్థాయి పెంచుకుంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత పదవు అధిష్ఠించిన అతిరథ మహారథులన్ని అతిథులుగా ఆహ్వానించి వారిచేత కళాకారుల్ని సన్మానించడం ఈ ఉత్సవాల ఆనవాయితీగా వస్తోంది. ఎప్పటిలాగే నిర్వాహకులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కళాప్రియులు ఉచితంగా ప్రదర్శనలు ఆస్వాదించడానికి తగ్గ ఏర్పాట్లు చేశారు. ప్రేక్షకులు తమ ఫోన్లను నిశ్శబ్ద మాధ్యమంలో ఉంచి ఒక యజ్ఞంలా నిర్వహించే ఈ ఉత్సవ క్రమానికి ఎక్కడా ఎలాంటి అంతరాయం కలుగకుండా సహకరించాల్సిందిగా నిబంధన విధించారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 15-09-2023


## ఎక్కడుంది లోపం ?

జనసేన పార్టీకి వివిధ వర్గాల ప్రజల్లో ఆదరణ బాగానే ఉంది. అయితే అత్యధిక సంఖ్యలో ఈ పార్టీ కార్యకర్తలు తాము ఒంటరిగానే పోరాటం చేయాలని, పవన్‌కళ్యాణ్‌ను మాత్రమే ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారు. ఈ విషయం అంత సులభసాధ్యంగా కనిపించడంలేదు. జనసేన పార్టీ కార్యకర్తలు, నేతలు తమ జట్టు పార్టీ అయిన బీజేపీకి కూడా దూరంగా ఉంటున్నారు. బీజేపీ సహజంగానే ఒక రకమైన గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ఉంటుంది. అలాంటి బీజేపీ నేతలు కూడా జనసేనను తమ జట్టు పార్టీగా ఆదరించకుండా, ఏ కార్యక్రమాలకు పిలవకుండా వారు కూడా ఏకాకి ధోరణిని ప్రదర్శిస్తున్నారు.

జనసేన రాష్ట్రంలో బలమైన నాయకత్వాన్ని, తగినంత సభ్యత్వాన్ని కలిగి ఉన్నప్పటికీ పార్టీని ఎన్నికలలో గెలిచేంతగా బలపర్చుకునే కృషి, ఆలోచన చేయడం లేదు. ప్రజలతో కలిసి కొన్ని కార్యక్రమాలలో పాల్గొంటున్నప్పటికీ వాటికి లభిస్తున్న ప్రజాదరణ ఎక్కువగా లేదు. ఈ విషయాన్ని గమనించకపోవడం వల్లే గడచిన ఎన్నికలలో ఆ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా అధికార పార్టీకి మద్దతుదారుగా మారిపోవడంతో ఆ ప్రాంతంలో కూడా వారికి తగినంత బలం చేకూరలేదు. ఇదేవిధంగా భారతీయ జనతాపార్టీ నాయకులు కూడా చిల్లరదేవుళ్ల మాదిరిగా చిన్నచిన్న కార్యక్రమాలు చేశామనిపించుకోవడం, ఫొటోలు తీసి పైకి పంపడం మినహా కనీసం ధాటిగా మాట్లాడగలిగే స్థాయిలో కూడా లేరు. సోము వీర్రాజు భాజపా గొంతును ఎంత బిగ్గరగా చేయాలని ప్రయత్నించినా దిగువ వర్గం మాత్రం ఆయనకు తగినట్లుగా సహకరించలేదనేది వాస్తవం. భాజపా ఏ కార్యక్రమంలోనూ కూడా గట్టిగా వైకాపా ప్రభుత్వాన్ని విమర్శించగలిగే సాహసం చేయలేకపోయింది.

పోలీసులన్నా, అరెస్టులన్నా ఉండే భయంతో రాష్ట్ర బీజేపీ నాయకులు బహిరంగంగా ఎటువంటి ప్రదర్శనలు చేయరు. అలాగే ఘాటైన విమర్శలు కూడా చేయరు. పోనీ ప్రజల సాధక బాధకాలు తెలుసుకుంటారా అంటే ఒక్క ఉదాహరణ కూడా లేదు. జమిందారు బిడ్డల్లా తమ వాటా తమకు రాకపోతుందా అనే ఆశ తప్పించి వారిలో రాజ్యాధికారం చేపట్టే సామర్థ్యం ఉందని వారు ప్రజలకు ఏనాడూ తెలియచెప్పలేకపోయారు.

ఇక జనసేన విషయానికి వస్తే నాయకత్వ అపరిపక్వత స్పష్టంగా కనిపిస్తుంది. ఉద్యమం చేయాలని కార్యకర్తలు ఉత్సాహపడుతున్నా అనేక ప్రదేశాలలో అందుకు తగిన నాయకుడుగాని, ఆలోచనా విధానంగాని, దిశా నిర్దేశంగాని కానరావడం లేదు. వజ్రాల్లాంటి కార్యకర్తలు, దేనికైనా తెగించే అభిమానులు కలిగిన యువతరం ఆ పార్టీకి పుష్కలంగా ఉంది. కానీ వారికి తగిన రాజకీయ శిక్షణ లేదు. వ్యవహారాల పట్ల అవగాహన కల్గించుకునే విధానం, ఎత్తులు, పైఎత్తులు, ప్రజలకు చేరువ కావడం, వారితో మమేకమవ్వడం, ప్రజల మనస్సులో నిలిచేలా వారితో నిరంతర సంబంధాలు నెరపడం వారికి ఎవ్వరూ నేర్పడంలేదు.

ప్రపంచవ్యాప్తంగా అతిగొప్ప పేరుతెచ్చుకుంటున్న మోదీ నాయకత్వంలోని భాజపా ప్రభుత్వం దేశంలో మాత్రం ప్రజలకు తాము చేస్తున్నది ఏమిటో అర్థమయ్యేలా చెప్పలేకపోతోంది. ప్రచార రాహిత్యం, ప్రచారంపై డబ్బు వెచ్చించకుండా అదా చేయాలనే లుబ్దత్వం ఆపార్టీ నాయకులను ప్రజలకు పరిచయం చేయలేకపోతోంది. విశాఖ నగరానికి ఎందరో కేంద్ర మంత్రులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిచయం చేయడానికి వస్తున్నారు. దానికి సంబంధించిన వివరాలు ఎవరికీ తెలియదు. గొప్పగొప్ప పథకాలు ఎటువంటి ఆర్భాటం లేకుండా ప్రారంభించడం, యంత్రాంగం వాటిని యాంత్రికంగా నిర్వహించుకుంటూ పోవడం వలన దేశంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు తెలియడం లేదు. మరోదేశస్థుడు వచ్చి పొగిడిన వార్తలనే మనపత్రికలు ప్రచురిస్తున్నాయి. అంతేకాని పథకాల గొప్పదనం, ప్రజలకు కలిగే మేలు, ప్రజలపట్ల ప్రభుత్వం తీసుకుంటున్న బాధ్యతలు పాఠకులకు చెప్పడం లేదు. ఇందుకు కారణం పత్రికలకు ప్రకటనలు ఇవ్వకుండా ఆర్థిక ప్రయోజనాలు కల్గించకుండా, పాత్రికేయులకు ఉన్న సౌకర్యాలు కూడా పీకి వారిని గౌరవించకపోవడం, వారికి ఎటువంటి ప్రయోజనాలు కల్పించకపోవడం. పూర్తిగా ప్రైవేటు యాజమాన్యాల చేతిలో పెట్టుబడులతో నడుస్తున్న మీడియా తమను పట్టించుకోని వారిని తాను కూడా పట్టించుకోలేని ఆర్థిక ఊబిలో కూరుకుపోయి ఉంది. జనసేన, తెలుగుదేశం, భాజపా నాయకులు ఈ విషయాన్ని గమనించకుండా కేవలం ఫ్లెక్సీలతో పబ్బం గడుపుకుంటూ పత్రికలు, ఎలక్ట్రానిక్ ప్రచార సాధనాలు తమకు ఉచితంగా ప్రచారం చేయాలనే వెర్రి ఆలోచనలో ఉన్నాయి. పదేపదే పాత్రికేయ సమావేశాలు నిర్వహిస్తూ విలేఖరుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. కనీసం పార్టీ కార్యాలయాలలో కూడా అన్ని పత్రికలను కొనే సాంప్రదాయం రాష్ట్ర రాజకీయాలలో కనుమరుగైంది.

ఇదే సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో అత్యంత సమర్థవంతంగా ప్రజలకు చేరువవుతోంది. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను తమ పార్టీకి అనుకూలంగా ఉన్న మీడియా ద్వారా కోటాను కోట్లు ఖర్చు పెట్టి ప్రచారం చేసుకుంటోంది. స్థానిక నాయకులు కూడా విశేషంగా ప్రకటనలు ఇస్తూ పత్రికలను, పత్రికా ప్రతినిధులను దగ్గర చేసుకుంటున్నారు. ఈ విషయం మిగిలిన పార్టీలు గ్రహించలేక రానురాను ప్రజల మస్తిష్కాల నుండి మాయమైపోతున్నాయి.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నిరసన కార్యక్రమం చేపట్టిన ఎస్సీ సెల్ నేతలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశంపార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ జంక్షన్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గణేష్ పూలమాలవేసి అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూనారా చంద్రబాబు నాయుడు లక్షలాదిమంది యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంచి చేసిన చంద్రబాబు నాయుడు ని జైలుకు పంపడం సబబేనా అని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఆలోచించాలి 2021 డిసెంబర్ 9న ఎఫ్ ఐ ఆర్ చేస్తే అప్పట్లో ఈ కేసులో చంద్రబాబు నాయుడు ప్రస్తావన ఎందుకు లేదు ఇప్పుడు ఎందుకు ఉందని ప్రశ్నిస్తూ ఈ ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మల్ల సురేంద్ర బోర్ర నాగరాజు,82వ డివిజన్ ఇంచార్జ్ పోలరపు త్రినాథ్, పిట్ల రాజు, దాడి జగన్, ఆకుల నానాజీ, పైలా గోపి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లిబాబు, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మైలిపల్లి పోతురాజు, ఎలమంచిలి ఎస్సీ సెల్ నియోజవర్గ ఇంచార్జ్ పైడా కృష్ణ, ఎస్సీ సెల్ నియోజవర్గ అధికారి ప్రతినిధి పరవాడ సురేష్, సిమిటి రామకృష్ణ, ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బెల్లాన శ్రీనివాసరావు, నియోజవర్గ మీడియా కో-ఆర్డినేటర్ భానుచందర్ (అఖి), ఎర్రంశెట్టి వెంకట్, భార్గవ్, జగదీష్, రాము, గణేష్, ముప్పిడి మణికంత తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణలపై జిల్లా స్థాయి అధికారులకు విచారణ జరిపించాలి




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో నకిలీ ఎస్టి కులాధ్రువీకరణ జారిపై జిల్లాస్థాయి అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది.

అరకు వేలి గిరిజన సంఘం భవనంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ జిల్లా నాయకులు జి చిన్న బాబు కే రామారావు తో కలిసి మీడియా సమావేశంలో కే సురేంద్ర మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సంఘం ఫిర్యాదు మేరకు అరకువేలి మండలం అరకువేలి టౌన్ షిప్ లో గల గిరిజనేతరుడైన పిట్టల రాంబాబు , ఆదినారాయణ మరియు ఒడిస్సా రాష్ట్రం కోర్ర అక్కుల , నోటోబోరో లపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

నకిలీ ఎస్టి కులా ధ్రువీకరణ పత్రం చారి చేసిన అరకువేలి తాసిల్దార్ ను విచారణ అధికారిగా నియమించడంలో అంతర్యం ఏమిటని.!

ఐటీడీఏ ఉన్నత స్థాయి అధికారుల సీసీల ప్రమేయం తోనే ఎస్టి నకిలీ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేశామని అరకువేలి రెవెన్యూ సిబ్బంది వివరణ నేపథ్యంలో అరకు వెళ్లి తాసిల్దార్ కు విచారణ అధికారిగా నియమించడం హాస్యస్పదమని తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేసి నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణపత్రం జారీ చేసిన అరకు వేలి తాసిల్దార్ మరియు బందిత అధికారులకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇప్పటికే నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం జారిపైజిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం హర్షణీయమనిఈనెల 20వ తేదీన అరకు వేలిలో జరిగే నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం విచారణకు జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరపాలని డిమాండ్ చేశారు.

## పోలింగ్ స్టేషన్ల పరిస్థితి తెలియజేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గల 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1526 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం తెలపాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటర్ల నమోదుకు అందిన 73,910 అభ్యర్థనలు, అభ్యంతరాలలో ఎక్కువగా పరిష్కరించడం జరిగిందని మిగిలిన వాటిని వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

ఓటర్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే డిఆర్ఓకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు గొర్లె సూరిబాబు (వైసిపి), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), కొణతాల హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎస్ వి వి రామచంద్రరావు (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన విశాఖకు చెందిన దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి, గవరపాలెంలో వేంచేసి యున్న ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి విశాఖపట్నం చెందిన హనుమంతు లక్ష్మీనారాయణ రమణమ్మ దంపతులు ఒక లక్ష 16 వేల వంద రూపాయలు విరాళంగా అందజేశారు. సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విరాళాదాతలకు ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో వాయువ్య మూలలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని ఆలయ పునర్ నిర్మాణం దృష్ట్యా ఆలయం బయట వున్న వేప చెట్టు దగ్గర భక్తుల సౌకర్యార్థం అమ్మవారికి ఉపారం పెట్టు కునేందుకు వీలుగా అమ్మవారి విగ్రహానికి శాస్త్రోక్తం గా పూజలు నిర్వహించి ఏర్పాటు చేయడం జరిగింది . భక్తులు గమనించవలసిందిగా వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు , అర్చకులుతదితరులు పాల్గొన్నారు.



## నేడు కోటఉరట్ల లో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ నెల 14వ తేదీ శుక్రవారం కోటఉరట్ల లో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈనెల 15వ తేదీ శుక్రవారం మండల కేంద్రమైన కోటఉరట్ల లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలం లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవలసినదిగా కోరారు.

## పరవాడలో వైయస్సార్ పెన్షన్ కానుక అందజేత



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ లో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుకలో భాగంగా నూతనంగా మంజూరైన కొత్త పెన్షన్లు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు 34 మంది లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలు ,రాజకీయాలతో పని లేకుండా అర్హులందరికీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పింఛన్ సౌకర్యం కల్పించి అవ్వాతాతలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , ఉప సర్పంచ్ బండారు రామారావు, పంచాయతీ కార్యదర్శి అచ్చుతరావు, అప్పారావు,లబ్ధిదారులు,వాలంటీర్ లు,సచివాలయం సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ఎక్స్ లెన్స్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**విజయనగరం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశముల మేరకు 27 సెప్టెంబరు 2023న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురష్కరించుకొని ట్రావెల్ అండ్ టూరిజం ఇండస్ట్రీలోని వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించి ప్రతిభ కనబర్చిన వారికి ఎక్సలెన్సు అవార్డులు 2022-23 కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పర్యాటక అండ్ సాంస్కృతిక శాఖాధికారి పి.ఎన్.వి. లక్ష్మీనారాయణ కోరారు. దరఖాస్తు ఫారం మరియు వివరాణాత్మక మార్గదర్శకాలను వెబ్ సైట్ www.aptourism.gov.in నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చున్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించడానికిః 19 సెప్టెంబరు 2023 సాయంత్రం 5-00 గంటల లోపు పోస్టు ద్వారా ముఖ్యకార్యనిర్వహణాధికారి, ఎ.పి. టూరిజం అథారిటీ, 5వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్, ఆటోనగర్, విజయవాడ. 520007 నకు అందేలాగ సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసిన ఎంట్రీ కేటగిరితో పాటు 100 పదాలతో కూడిన సంక్షిప్త నివేదిక, ఎంట్రీ కేటగిరిని తెల్పే హై- రిజొల్యూషన్ ఫోటో జతపర్చవలెను. పంపించే కవర్ పై నామినేషన్ /ఎంట్రీ కేటరిగిని తప్పని సరిగా పొందుపర్చవలెను.

## ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీన్-అప్ డే: సెప్టెంబర్ 16న ఇండియన్ కోస్ట్ గార్డ్ మరియు ఎకోలాస్టిక్ ద్వారా మల్టీ-సిటీ బీచ్ క్లీనప్ డ్రైవ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ కోస్ట్ గార్డ్ మరియు ఎకోలాస్టిక్ ప్రొడక్ట్స్ పై హైదరాబాద్కు చెందిన బయోప్లాస్టిక్స్ తయారీ బ్రాండ్ లిమిటెడ్, 2023 సెప్టెంబరు 16న బీచ్ క్లీన్. అప్ డ్రైవ్ ను 3 నగరాల్లో ఒకేసారి అమలు చేయనున్నట్లు ప్రకటించడానికి చేతులు కలిపింది: చెన్నై, కాకినాడ మరియు వైజాగ్. ఈ చొరవ మన సహజ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు మన ఒడ్డున సమాజ నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి ఎకోలాస్టిక్ యొక్క నిబద్ధతకు నిదర్శనం.

బీచ్ క్లీన్-అప్ డ్రైవ్ అనేది సముద్ర కాలుష్యం యొక్క క్లిష్టమైన సమస్యను సింగిల్ యూజ్ ప్లాస్టిక్తో మరియు మన తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలపై దాని ప్రతికూల ప్రభావాలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ పరిరక్షకులుగా, ఎకోలాస్టిక్ మన అందమైన బీచ్ల పై అవగాహన కల్పించడం, చర్య తీసుకోవడం మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తించింది.


ఇండియన్ కోస్ట్ గార్డ్ థెమారిటైమ్ లా ఎన్ఫోర్స్మెంట్ మరియు సెర్చ్, రెస్క్యూ ఏజెన్సీ ఆఫ్ ఇండియా, ప్రాదేశిక జలాల భద్రత మరియు భద్రతకు బాధ్యత వహిస్తుంది.

## దక్షిణ భారతదేశ రిటైర్మెంట్ ఇండెక్స్ 3 పాయింట్లు పెరిగి 46కి చేరుకుంది

**చెన్నై, (విశాఖ సమాచారమ్):** మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్("మ్యాక్స్ లైఫ్"/ "కంపెనీ") తన రిటైర్మెంట్ సర్వే యొక్క మూడవ ఎడిషన్, ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ యొక్క ఫలితాలను ఆవిష్కరించింది, ఇది ప్రపంచంలోని ప్రముఖ మార్కెటింగ్ డేటా మరియు అనలిటిక్స్ కంపెనీ అయిన KANTAR భాగస్వామ్యంతో నిర్వహించబడింది. దేశం యొక్క దక్షిణ జోన్‌లో నివసిస్తున్న పట్టణ భారతీయులు ఆరోగ్యకరమైన, శాంతియుత మరియు ఆర్థికంగా సురక్షితమైన రిటైర్డ్ జీవితాన్ని గడపడానికి సంసిద్ధతపై లోతైన అంతర్దృష్టులను సర్వే వెల్లడించింది.

46 వద్ద, దక్షిణ భారతదేశ రిటైర్మెంట్ ఇండెక్స్ (0 నుండి 100 స్కేల్‌పై) IRIS 2.0లో 43 నుండి 3 పాయింట్లు పెరిగింది. ఈ పెరుగుదల హెల్త్ ఇండెక్స్‌లో గణనీయమైన కదలికకు ఆధారం, IRIS 2.0లో 39 నుండి ప్రస్తుత ఎడిషన్‌లో 43కి పెరిగింది. ఈ ప్రాంతంలో, దాదాపు ఐదుగురు ప్రతివాదులు పదవీ విరమణలో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తారు, ఇది పదవీ విరమణ కోసం సిద్ధమవుతున్న వారికి ఇది అగ్ర పివోట్‌గా నిలిచింది. రిటైర్‌మెంట్‌ను సానుకూల దృక్పథంతో అనుబంధించే జోన్‌లలో అత్యధిక శాతం మంది (76%) దక్షిణ జోన్‌లో ఉన్నారు.

# ఈ లక్షణాలు గుండె ఆగిపోవడానికి 24 గంటల ముందు కనిపిస్తాయి!



ఇటీవలి కాలంలో గుండెపోటు, గుండె ఆగిపోవడం వంటి కేసులను మనం ఎక్కువగా చూస్తున్నాం. కార్డియాక్ అరెస్ట్ అనేది ఒక వ్యక్తి యొక్క గుండె అకస్మాత్తుగా పనిచేయకుండా లేదా పల్స్ కొట్టుకోవడం ఆగిపోయే పరిస్థితి. ఈ పరిస్థితిలో, వెంటనే చికిత్స చేయకపోతే ఒక వ్యక్తి చనిపోయే అవకాశాలు ఎక్కువ.

గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ రెండూ ఒకటే అని ప్రజలు కొన్నిసార్లు అనుకుంటారు. అయితే గుండెపోటుకు, సెడన్ గా గుండె ఆగిపోవడానికి చాలా తేడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కార్డియాక్ అరెస్ట్ మరియు గుండెపోటు రెండు వేర్వేరు విషయాలు. ఇటీవల భారతదేశంలో హఠాత్తుగా గుండె ఆగిపోయే కేసులు పెరుగుతున్నాయి. కానీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, కార్డియాక్ అరెస్ట్ గురించి ప్రజలకు పెద్దగా తెలియకపోవడమే..

ఈ కార్డియాక్ అటాక్ లక్షణాలు పురుషులు మరియు స్త్రీలలో ఒకేలా ఉండవు. కార్డియాక్ అరెస్ట్‌తో బాధపడే కొంతమందిలో, లక్షణాలు 24 గంటలకు ముందు నుండే కనిపించడం ప్రారంభిస్తాయి. కార్డియాక్ అటాక్ వచ్చిన వెంటనే 5 నిమిషాల్లో కనుక చేయగలిగే చికిత్స గురించి అవగాహన లేకుండా ఆలస్యం చేయడం వల్ల వ్యక్తి ప్రాణానికి ప్రమాదం. ఆసుపత్రికి తరలించేలోపే రోగి మృతి చెందుతాడు. అటువంటి పరిస్థితిలో, గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య తేడాను తెలుసుకోవడం మరియు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లో కేవలం 5 నిమిషాల్లో రోగి జీవితాన్ని ఎలా రక్షించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య వ్యత్యాసం**

కరోనరీ ధమనులలో అడ్డంకులు ఏర్పడినప్పుడు గుండెపోటు వస్తుంది. అటువంటి స్థితిలో రక్తం గుండె కండరాలకు చేరదు. మన గుండె ఒక కండరం, కాబట్టి అది పనిచేయడానికి ఆక్సిజన్‌తో కూడిన రక్తం అవసరం.

కరోనరీ ధమనులలో అడ్డంకులు ఏర్పడితే, అది గుండెపోటుకు దారితీస్తుంది. కరోనరీ ధమనులను సకాలంలో తెరవడం వల్ల గుండెపోటు నుండి రోగిని రక్షించవచ్చు. దీని కోసం రోగికి 45 నిమిషాల సమయం ఉంటుంది. కానీ కార్డియాక్ అరెస్ట్‌లో, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోతుంది. కార్డియాక్ అరెస్ట్‌లో జీవించడానికి రోగికి 5 నిమిషాల సమయం ఉంటుంది. చాలా ఆలస్యం అయితే, డాక్టర్ కూడా రోగిని రక్షించలేరు.

**స్త్రీలు మరియు పురుషులలో ఇది భిన్నంగా ఉంటుంది**

కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు పురుషులు మరియు స్త్రీలలో భిన్నంగా ఉంటాయి. కార్డియాక్ అరెస్ట్ అనేది గుండెకు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిగా పరిగణించబడుతుంది, దీని కారణంగా చాలా మంది చికిత్స పొందేలోపు మరణిస్తారు. మహిళలు మరియు పురుషులు గుండె ఆగిపోవడానికి ఒక రోజు ముందు కొన్ని లక్షణాలను కలిగి ఉంటారు.

**కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు ఏమిటి?**

అకస్మాత్తుగా మూర్ఛపోతారు. 20-30 సెకన్ల పాటు స్పృహలోకి రాకపోవడాన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు. కార్డియాక్ అరెస్ట్‌లో హృదయ స్పందన రేటు 300-400 వరకు పెరుగుతుంది. రక్తపోటు వేగంగా పడిపోతుంది

**కార్డియాక్ అరెస్ట్ విషయంలో ముందుగా ఏమి చేయాలి?**

కార్డియాక్ అరెస్ట్ తర్వాత 5 నిమిషాలు కీలకం. ఎవరైనా గుండె ఆగిపోతే ముందుగా అంబులెన్స్‌కు కాల్ చేయండి. రోగికి వెంటనే CPR ఇవ్వాలి. మీరు CPRతో రోగి జీవితాన్ని కాపాడవచ్చు.

**CPR ఎలా ఇవ్వబడుతుంది?**

CPR ఇచ్చే ముందు, రోగి ఛాతీపై 30 వేగవంతమైన కుదింపులు చేయాలి. దీని కోసం మీ రెండు చేతులను పిడికిలిలా చేయండి. మరియు ఛాతీ మధ్యలో గట్టిగా కొట్టండి. ఒక వ్యక్తి ఎముకలు విరిగిపోయేంత వేగంగా కొట్టాలి. ఛాతీ మధ్యలో కొట్టడం కొనసాగించండి. ఛాతీని తాకినప్పుడు ఛాతీ 1 అంగుళం లోపలికి వెళుతుందని గమనించండి. 1 నిమిషంలో ఛాతీపై 100 సార్లు గట్టిగా నొక్కాలి. రోగి ఆసుపత్రికి చేరుకునే వరకు ఇది చేయాలి.

# కొబ్బరి నీళ్లలో ఈ గింజలు కలిపి చూడండి



ఇటీవలి కాలంలో అధిక బరువు పెను సమస్యగా మారిపోయింది. వివిధ రకాల ఆహారపు అలవాట్లు. జీవన విధానం సరిగ్గా లేకపోవడం, నిద్రలేమి, బిజీ లైఫ్‌స్టైల్ కారణంగా ఈ సమస్య తలెత్తుతోంది. అధిక బరువును వెంటనే నియంత్రింతచకపోతే సమస్యాత్మకం కావచ్చు.

స్థూలకాయం లేదా అధిక బరువు అనేది ఓ సాధారణ సమస్యగా మారిపోయింది. గంటల తరబడి కూర్చుని ఉండే ఉద్యోగాల కారణంగా శారీరక శ్రమ లేకపోవడం కూడా బరువు పెరగడానికి ప్రధాన కారణం. బరువు నియంత్రించేందుకు హెల్తీ ఫుడ్, హెల్తీ లైఫ్‌స్టైల్ అనేది చాలా అవసరం. ప్రత్యేకించి మార్నింగ్ డ్రింక్ ఎంపిక బాగుండాలి. ఉదయం తీసుకునే డ్రింక్ హెల్తీ అయుంటే..బరువు కచ్చితంగా తగ్గుతుంది.

ఈ నేపథ్యంలో అధిక బరువు నియంత్రించేందుకు ఆయుర్వేద వైద్యులు, న్యూట్రిషనిస్టులు బెస్ట్ హెల్తీ డ్రింక్ సూచిస్తున్నారు. రోజూ ఉదయం కొబ్బరి నీళ్లు తాగితే అద్భుతమైన ప్రయోజనాలుంటాయంటున్నారు. ఇందులో సబ్జా గింజలు కలిపితే మెరుగైన ఫలితాలుంటాయి. ఓ గ్లాసు కొబ్బరి నీళ్లలో కేవలం 46 కేలరీలే కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇంకా ఎలక్ట్రోలైట్స్ విటమిన్ సి, పొటాషియం వంటి కీలకమైన పోషకాలు లభిస్తాయి. శరీరాన్ని హైడ్రైట్‌గా హెల్తీగా ఉంచుతాయి.

కొబ్బరి నీళ్లలో ల్యారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఓ రకమైన ఫ్యాటీ యాసిడ్. మెటబోలిజంను అద్భుతంగా వేగవంతం చేస్తుంది. మెటబోలిజం వేగవంతమైతే శరీరంలోని కేలరీలు త్వరగా బర్న్ అవుతాయి. ఫలితంగా బరువు తగ్గుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం కారణంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. ఫలితంగా గుండె సంబంధిత వ్యాధులు ముప్పు కూడా తగ్గుతుంది.

కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి శరీరానికి నష్టం చేకూరుస్తాయి. వివిధ రకాల వ్యాధులకు కారణమౌతాయి. కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదం చేస్తాయి. ఇమ్యూనిటీని అద్భుతంగా పెంచుతాయి.

కొబ్బరి నీళ్లు రోజూ తాగడం వల్ల ఇందులో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ అనేది జీర్ణక్రియను వేగవంతం చేయడం వల్ల మలబద్ధకం సమస్య ఉండదు.

# జుట్టు పొడవుగా మరియు ఒత్తుగా పెరగడానికి సహాయపడే ఆహారాలు



ప్రస్తుతం ఎక్కువ మందిని వేదిస్తున్న సమస్య జుట్టు సమస్యలు. వాటిలో ముఖ్యంగా జుట్టు రాలడం లేదా ఆరోగ్యంగా జుట్టు పెరగకపోవడం. ఈ రెండూ సమస్యలను చాలా మంది ఎదుర్కొంటున్నారు. జుట్టు ఆరోగ్యంగా పెరగాలంటే అందుకు తగిన పోషణను అందివ్వాలి. జుట్టు గురించి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల జుట్టు రాలడం మరియు జుట్టు పల్చగా మారడం వంటి సవాళ్లను ఎదుర్కోవల్సి వస్తుంది.ఇక కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మీ పరిస్థితి చేయి దాటినప్పుడు తప్పనిసరిగా డెర్మటాలజిస్టులను కలవాలి.

అదృష్టవశాత్తు, మన వంటగదిలోనే కొన్ని హోం రెమెడీస్ ఉన్నాయి. ఇవి జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి అవసరమయ్యే బలాన్ని అందివ్వడంతో పాటు జుట్టును ప్రకాశవంతంగా మార్చుతాయి. అందుకు మన వంటగదిలో ఉండే కూరలు బాగా సహాయపడుతాయి. ఇవి మనం నిత్యం మన వంటల్లో ఉపయోగించేవి కాబట్టి, అదనంగా బ్యూటీ ఉత్పత్తుల కోసం డబ్బు ఖర్చుచేయాల్సిన అవసరం లేదు.

పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల జుట్టు పెరుగుతుంది మరియు జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. సహజంగా లభించే కొన్ని ఆహారాలు జుట్టు మూలాలకు అద్భుతమైన పోషకాలను అందించడమే కాకుండా, చుండ్రు, తెల్ల జుట్టు, జుట్టు రాలడం మొదలైనవాటిని తొలగించడం ద్వారా జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి.

**గుడ్డు:** గుడ్లలో ప్రోటీన్ మరియు బయోటిన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టుకు ఆరోగ్యకరమైన పోషకాలు.

**కారెట్:** కుంకుమపువ్వు రంగులో ఉండే క్యారెట్లు కళ్లకే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. ఇందులోని విటమిన్ ఎ కంటెంట్ జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**స్వీట్ పొటాటో:** స్వీట్ పొటాటో బీటా కెరోటిన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోకి ప్రవేశించినప్పుడు, ఇది విటమిన్ ఎగా మారుతుంది. విటమిన్ ఎ జుట్టు సమస్యను నయం చేస్తుంది.

**మొలకెత్తిన శెనగలు:** మొలకెత్తిన శెనగలు దాదాపు గుడ్లలో ఉన్నంత ప్రోటీన్ ఉంటుంది. ఇవి శరీర ఆరోగ్యాన్ని మరియు జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**పాలకూర** : ఆకుకూరల్లో అత్యంత ఆరోగ్యకరమైనదిగా పేరొందిన పాలకూరలో ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు వెంట్రుకల పెరుగుదలకు తోడ్పడతాయి.

**బ్రౌన్ రైస్:** బ్రౌన్ రైస్ గంజిలో ప్రొటీన్లు, విటమిన్లు మరియు ఫైబర్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి.

# మీ పిల్లలకు రెండు సంవత్సరాలు దాటాయా?

## ఇలాంటి ఆహారాలు పెడితే.. హెల్దీగా, ఎనర్జిటిక్ గా ఉంటారు



ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే అన్ని రకాలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి. పెద్దలు కూడా ఆరోగ్య పరంగా కేర్ తీసుకోవాలి. ఎందుకంటే ఇప్పుడున్న రోజుల్లో ఇమ్యూనిటీ బాగా తక్కువగా ఉంది. తొందరగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. శరీరంలో రోగ నిరోధక శక్తి బాగా ఉంటేనే వ్యాధులను ఎదుర్కొనే శక్తి మనకు లభిస్తుంది. పిల్లల విషయంలో కూడా అంతే. మీ పిల్లలు రెండు ఏళ్ల వయసు దాటినట్లైతే వారి పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. ఇమ్యూనిటీ ఎక్కువగా ఉన్న ఫుడ్ ని ఇవ్వాలి. ఈ వయసు పిల్లు సరిగ్గా ఆహారం తీసుకోరు. దీంతో తొందరగా వ్యాధుల బారిన అవకాశం ఉంది. కాబట్టి వారు తినే ఆహారంలోనే మంచి పోషకాలు ఉండే విధంగా చూసుకోవాలి. నిజంగా చెప్పాలంటే ఇది తల్లులకు పెద్ద టాస్కే. ఎందుకంటే పిల్లలు సరిగ్గా తినరు కాబట్టి. రోజంతా ఆడుతూ.. అటూ ఇటూ తిరుగుతూనే ఉంటారు. కాబట్టి వారికి మరిన్న పోషకాలు అవసరం.

**పాల ఉత్పత్తులు ఎక్కువగా ఉన్న ఆహారం ఇవ్వాలి:** పిల్లలకు ముఖ్యంగా పాల ఉత్పత్తులు ఉన్న ఆహారం అందించాలి. పెరుగు, జున్ను, చీజ్, పాలు ఇవ్వాలి. పాలతో చేసిన స్వీట్లు అయినా ఇవ్వొచ్చు. కొంత మంది పిల్లలకు పాలు తాగరు. అలాంటి వారికి ఫ్రూట్స్ కలిపి జ్యూస్ ల రూపంలో, మిల్క్ షేక్స్ రూపంలో అందించాలి. అయితే ఒక్కొక్కరి ఇలాంటివి కూడా పడవు. అలర్జీ, దురద వంటివి వస్తాయి. వాటిని గమనించి వెంటనే మానివేయాలి.

**ప్రోటీన్ ఫుడ్:** ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఫుడ్ అందించాలి. సీ ఫుడ్స్, బీన్స్, బఠానీలు, నట్స్, సోయా ఉత్పత్తులు, విత్తనాలు చేర్చాలి.

**కూరగాయలు, పండ్లు:** రెండు సంవత్సరాల వయసు వచ్చిన పిల్లలకు అన్ని రకాల కూరగాయలు, పండ్లు ఇవ్వొచ్చు. కనీసం ప్రతి రోజూ ఒక కప్పు కూరగాయలు, పండ్లు అయినా ఇవ్వాలి. మినరల్స్, విటమిన్స్ బాగా అందుతాయి. ఇవి తినడం వల్ల ఇమ్యూనిటీ మెరుగు పరుస్తాయి. దీని వల్ల పిల్లలు బలంగా ఉంటారు.

**తృణధాన్యాలు పెట్టాలి:** ఎదిగే పిల్లలకు కూడా రోజుకు తృణ ధాన్యాలను పెట్టాలి. దీని వల్ల ఫైబర్, మినరల్స్ అందుతాయి. రాగులు, సజ్జలు, ఓట్స్, జొన్నలు, కొర్రలు వారి ఆహారంగా ఇవ్వొచ్చు. దీంతో వాతావరణం మార్పుల వల్ల వచ్చే వాధ్యులు రాకుండా ఉంటాయి.

# ఎండు ద్రాక్ష తింటే 10 రోజుల్లో మీ శరీర బరువు తగ్గుతుంది....



పెరుగుతున్న బరువు తగ్గించుకోవటం ఎవరికీ అంత సులభం కాదు. కానీ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు అధిక బరువును చాలా వరకు నియంత్రించవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. మీ అల్పాహారం ఆరోగ్యకరంగా లేకపోతే, శరీరంలో అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్షను తింటే, బరువు తగ్గడం సులభం అవుతుందని తెలిపారు.

**నానబెట్టిన ఎండుద్రాక్ష వల్ల కలిగే లాభాలు:** రాత్రి సమయంలో ఒక కప్పు నీళ్లల్లో కొన్ని ఎండు ద్రాక్షలని నానబెట్టాలి. తరువాత రోజు ఉదయాన్నే నీళ్ళని వేరు చేసి.. నానిన ఎండుద్రాక్షలను తినాలి. ఈ విధంగా ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండు ద్రాక్షలను తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. శరీరంలో దీని ప్రభావం కొన్ని రోజుల్లోనే కనిపించడం ప్రారంభమవుతుంది.

**బరువు తగ్గిస్తుంది:** శరీర బరువు తగ్గించుకోవాలనుకునే వారు మరియు బరువు తగ్గించుకోటానికి ప్రయత్నించి విఫలం అయ్యే వారు.. నానా బెట్టిన ఎండు ద్రాక్షలను తిన టం వలన ప్రయోజనాలను పొందుతారు. ఇలా నానబెట్టింగ్ ఎండు ద్రాక్షని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల పొట్ట మరియు నడుము చుట్టూ ఉండే కొవ్వు తగ్గుతుంది. వీటిలో ఉండే ఫ్రక్టోజ్ మరియు గ్లూకోజ్ నడువు చుట్టూ ఉండే కొవ్వు తగ్గించటంలో దోహద పడతాయి.

**మలబద్ధకం సమస్యలో తగ్గుదల:** పొట్టను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. శరీరంలో ఈ ప్రక్రియలో ఏదైనా సమస్య కలిగితే దాని వల్ల ఎన్నో సమస్యలను ఎదురుకోవాల్సి వస్తుంది. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండు ద్రాక్షని తినడం వల్ల శరీరానికి ఫైబర్ మరియు ఇతర పోషకాలు లభ్యంతో పాటు మలబద్దకం సమస్య కూడా తగ్గిపోతుంది.

**అనీమియా** : ఎండుద్రాక్షలో ఐరన్ పరిమాణం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఉండే రక్తానికి మరియు రక్త ప్రసరణకు ఎంతో ఉపయోగపడే పోషకం. రక్త హీనత సమస్యతో బాధపడే వారు ఉదయం అల్పాహారానికి ముందు కొన్ని నానబెట్టిన ఎండుద్రాక్షలను తినడం వలన అనీమియా వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

# ఈ నూనెతో పంటి నొప్పికి చెక్ పెట్టండి





ఒక మనిషికి పట్ట పగలే చుక్కలు చూపించే అనారోగ్య సమస్య ఏదైనా ఉందా అంటే అలాంటి సమస్యల జాబితాలో పంటి నొప్పి కూడా ముందుంటుంది. ఔను, పంటి నొప్పి బాధించడం మొదలుపెడితే ఇక ఏమీ తోచదు. చేసే పనిపై ధ్యాస ఉండదు... ఎంత ప్రయత్నించినా చేసే పనిలో ఏకాగ్రత కుదరనివ్వదు. దంతాల్లో పిప్పి కారణంగా కానీ లేదా ఇతర కారణాల వల్ల కానీ పంటి నొప్పితో బాధపడిన వారికి ఈ విషయం ఇట్టే అర్థమైపోతుంది. మరి ఒక వ్యక్తిని అంతలా వేధించే ఈ పంటి నొప్పి నుండి ఉపశమనం పొందేందుకు ఒక ఈజీ చిట్కా ఉంది అంటే నమ్ముతారా ? అది కూడా మీ వంటింట్లోనే పంటి నొప్పికి సరైన ఔషదం దాగి ఉంది.

ఎన్నో ఏళ్లుగా పంటి నొప్పికి లవంగం ఒక దివ్యమైన ఔషదంగా పనిచేస్తూ వస్తోంది. టూత్ పేస్ట్ తయారీలోనూ లవంగాలు ఉపయోగిస్తారు అంటే పంటి నొప్పి నుండి ఉపశమనానికే కాదు.. దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ లవంగం ఎంత కీలక పాత్ర పోషిస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

లవంగం నుండి తీసిన నూనెతో పంటి నొప్పికి చెక్ పెట్టొచ్చు. ఎందుకంటే లవంగం నూనెలో యుగెనాల్ అనే ఒక మూలకం ఉంటుంది. అంతేకాకుండా యాంటీబ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీఆక్సిడంట్ గుణాలు కూడా ఉంటాయి. ఇవి పంటి నొప్పిని తగ్గించేందుకు ఉపయోగపడతాయి. యుగెనాల్ అనేది సహజ సిద్ధమైన యాంటిసెప్టిక్ లాంటిది. ఇది మీ నోట్లో కానీ లేదా పిప్పి పళ్లలో కానీ ఉన్న క్రిములతో పోరాడుతుంది.

**ఎలా అప్లై చేయాలంటే..**

లవంగం నూనెతో పంటి నొప్పి తగ్గించవచ్చు సరే కానీ ఇంతకీ ఈ లవంగం నూనెను ఎలా అప్లై చేయాలి అని కొంతమందికి సందేహం రావచ్చు. ఒక చిన్న పుల్ల లాంటి దానికి చివరన దూది చుట్టి.. ఆ దూదిని లవంగం నూనెలో ముంచి తీయాలి. ఆ దూదిని ఎక్కడైతే నొప్పిగా ఉందో.. ఆ పంటిపైన 5 నుండి 10 వరకు పెట్టాలి. అలా ప్రతీ 2 లేదా మూడు గంటలకు ఒకసారి లవంగం నూనెలో తీసిన దూదిని నొప్పిగా ఉన్న చోట పెట్టడం వల్ల లవంగం నూనెలోని యుగెనాల్ నొప్పికి కారణమైన క్రిములతో పోరాడి వాటిని నశింపజేస్తుంది. ఫలితంగా పంటి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఒకవేళ మీకు లవంగం నూనె అందుబాటులో లేకపోతే.. ఒక లవంగాన్ని తీసుకుని దానిని కొద్దిగా నమిలి ఆ రసాన్ని, అలాగే ఆ లవంగాన్ని కొద్దిసేపు నొప్పిగా ఉన్న చోట పెట్టినట్టయితే.. పంటి నొప్పి హుష్‌కాకి అవుతుంది.

# దీంతో చుండ్రు సమస్యనే కాదు.. జుట్టు కూడా పెరుగుతుంది!



చాలా మంది ఎదుర్కొనే ప్రాబ్లమ్స్ లో చుండ్రు సమస్య కూడా ఒకటి. ఈ చుండ్రు కారణంగా ముఖం కూడా పాడవుతుంది. ఫేస్ పై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. చుండ్రు కారణంగా తలపై దురద వస్తూ, జుట్టు ఆయిలీగా ఉంటూ ఉంటుంది. భుజంపై కూడా చుండ్రు పడటం.. తల దువ్వినప్పుడల్లా చుండ్రు రాలుతూ ఉంటుంది. దీంతో చాలా మంది ఇబ్బందిగా ఫీల్ అవుతూ ఉంటారు. ఇలా చాలా సమస్యలు ఎదుర్కొన వలసి వస్తుంది. జుట్టును సరిగ్గా పట్టించుకోక పోవడం వల్ల ఈ చుండ్రు ఏర్పడుతుంది. స్కాల్ఫ్ మీద డెడ్ స్కిన్ సెల్స్ బాగా పేరుకుపోతాయి. సరిగ్గా తల స్నానం చేయకపోతే అది అలానే ఉండిపోయి.. చుండ్రు ఏర్పడుతుంది. ఈ చుండ్రు అంత త్వరగా పోదు. దీన్ని దూరం చేసుకోవడానికి అనేక రకాల టిప్స్ పాటించినా ప్రయోజనం ఉండదు. ఇలా చుండ్రు సమస్యలతో బాధ పడేవారికి ఈ ప్యాక్ బాగా హెల్ప్ చేస్తుంది. ఇలాంటి వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

**హెయిర్ ప్యాక్ తయారీ విధానం:** ముందుగా ఓ గుప్పెడు మెంతులను రాత్రంతగా నీటిలో నాన బెట్టాలి. ఇలా నానిన ఈ మెంతుల్లో ఆలివ్ ఆయిల్, పెరుగు వేసి మెత్తని పేస్ట్ గా మిక్సీ పట్టాలి. ఈ పేస్ట్ ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకోవాలి. ఆరిపోయాక గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే మంచి ఫలితం కనబడుతుంది. ఈ ప్యాక్ తో చుండ్రు సమస్యనే కాకుండా.. జుట్టు కూడా ఒత్తుగా పెరుగుతుంది. కాగా చుండ్రు సమస్య రాకుండా ఉండాలంటే కనీసం వారంలో రెండు సార్లైనా తల స్నానం చేస్తూ ఉండాలి. ఇలా చేస్తే స్కాల్ఫ్ పై ఉన్న డెడ్ స్కిన్ సెల్స్ పోతాయి.

**ఈ ప్యాక్ ప్రయోజనాలు:** చుండ్రును తగ్గించడంలో మెంతులు, పెరుగు బాగా పని చేస్తాయి. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఆలివ్ ఆయిల్ జుట్టు పెరిగేలా చేస్తుంది. హెయిర్ కి మాయిశ్చరైజ్ ను అందిస్తుంది. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల జుట్టు బాగా మెరుస్తుంది. దురద, ఎలర్జీస్ ఏమైనా ఉంటే పోతాయి. జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది. స్కాల్ఫ్ పై ఉన్న జిడ్డు పోతుంది.

# రైతులందరికీ సకాలం లో ఎరువులు అందేలా చూడాలి



**విజయనగరం:** రైతులందరికీ అన్ని రకాల ఎరువులు సకాలం లో అందేలా చూడాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏ ఏ బి చైర్మన్ వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ అన్ని కాంప్లెక్స్ ఎరువులు ఆర్.బి.కె లలో అందుబాటులో ఉంచాలని, ధరల నియంత్రణ కు టాస్క్ ఫోర్సు కమిటీ లను వేసి నిఘా పెట్టాలని వ్యవసాయ శాఖ జె.డి. కి సూచించారు. ఎరువులన్ని ఆర్.బి.కె లోని కియోస్కో ద్వారానే పంపిణీ చేయాలనీ, అప్పుడు మాత్రమె ప్రభుత్వ సబ్సిడీ వస్తుందని అన్నారు. మండల వారీగా ఎక్కెడెక్కడ ఎరువుల కొరత ఉందొ గుర్తించి వెంటనే ఇండెంట్ పెట్టాలని సూచించారు. ఈ క్రాప్ బుకింగ్ వేగంగా జరగాలని తెలిపారు. ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని జే.డి తారకరామా రావు తెలిపారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ ఏ ఏ జలాశయం లో ఎంతెంత నీటి నిల్వలు ఉన్నాయని ప్రశ్నించారు. ఆంధ్ర జలాశయం లో తప్ప మిగిలిన అన్ని జలాశయాల్లో ఈ ఏడాదికి సరిపోయే నీటి నిల్వలు ఉన్నాయని సాగునీటికి ఎలాంటి కొరత ఉండదని నీటి పారుదల అధికారులు తెలిపారు. ధాన్యం సేకరణ సన్నద్ధత పై పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ను ప్రశ్నించారు. గత నిబంధనలే వర్తిస్తాయని, కొత్త గా ఈ ఏడాది రైతుల బయో మట్రిక్ కూడా తీసుకోవలసి ఉందని ఉత్తర్వులు అందాయని మీనా కుమారి తెలిపారు. గత ఏడాది సేకరణ కు సంబంధించి బకాయిలు 2.5 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని, వీటి తో జీతాలు చెల్లిస్తామని వివరించారు. ముందుగా సొసైటీ లలో చెల్లించని వారికీ చెల్లించాలని చైర్మన్ సూచించారు. ఎ.పి.ఎం.ఐ.పి ద్వారా 5 ఎకరాల లోపు ఉన్న ఆయిల్ పామ్ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కోసం 90 శాతం సబ్సిడీ పై అందించనున్నట్లు ఆ శాఖ పి.డి లక్ష్మీనారాయణ తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జే.సి మయూర్ అశోక్, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎం.ఎల్.సి డా. సురేష్ బాబు, శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య, కంబాల జోగులు, శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు, డి.సి.ఎం.ఎస్. ఛైర్పర్సన్ డా. అవనాపు భావన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**చైర్మన్ మీడియా బ్రీఫింగ్ :**

ఉమ్మడి జిల్లా వాసుల చిర కాల కల అయినటువంటి మెడికల్ కాలేజీ సాకారం కాబోతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 17 మెడికల్ కాలేజీ లను ప్రభుత్వం మంజూరు చేసిందని, అందులో ఐదింటిని ఈ ఏడాదే పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం గొప్ప విషయమని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లాకు విచ్చేసి మెడికల్ కాలేజీ ని ప్రారంభిస్తారని, మిగిలిన 4 కాలేజీ లను ఇక్కడి నుండే వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని, మన జిల్లా లో 150 మంది మెడికల్ స్టూడెంట్స్ కు సువర్ణావకాశం లభించనుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై సంతోషాన్ని పాలు పంచుకోవాలని కోరారు.

# మరిన్ని కులాలను ఓ.బి.సి లో చేర్చాలని సిఫార్సు



**విజయనగరం:** ఢిల్లీలో ఈ బుధవారం జరిగిన జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ - ఎన్.కి.బి.సి) సమావేశానికి విజయనగరం ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ హాజరయ్యారని, సమావేశపు విశేషాలను గురువారం కలెక్టరేట్ వద్ద మీడియా కు వివరించారు. దేశవ్యాప్తంగా వివిధ కులాలు తమను ఓబీసీ జాబితాలో చేర్చాలని చేసిన విజ్ఞప్తులను పరిశీలించేందుకు ఈ కమిషన్ సమావేశమయ్యిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా తూర్పు కాపు, శిష్ట కరణం, కళింగ కోమటి, కళింగ వైశ్య, సొండి, అరవ తదితర కులాలు నుంచి, తమను ఓబీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తులు అందాయని, . వీటిని కూడా కమిషన్ పరిశీలించిందని తెలిపారు. రాష్ట్రంలో ఈ కులాల స్థితిగతులను కమిషన్ కు ఎంపీ వివరించారని, ఆయా కులాల వినతులను పరిశీలించి, ఓబీసీ జాబితాలో చేర్చాలని, కేంద్ర ఓబీసీ కమిటీ సభ్యులుగా ఉన్న బెల్లాన.కమిషన్ కు విజ్ఞప్తి చేశారని, అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించిందని మీడియా కు వివరించారు. ఓ.బి.సి లో చేర్చడం వలన ఈ కులాల వారికి కేంద్ర ప్రభుత్వ శాఖలలో, డిఫెన్సె లో ఉద్యోగాలు పొందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

# నూతన పెన్షన్లు పంపిణీ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ ఒక్కరికి మాత్రమే దక్కుతుందని వైసీపీ సీనియర్ నేత గొన్నాబత్తుల శివ అన్నారు. మండలంలోని బయ్యవరం సచివాలయ పరిధిలో గల పద్మనాభరాజుపేట, బయ్యవరం, ములకలాపల్లి గ్రామాలకు మంజూరైన 15 నూతన పెన్షన్ లను బుధవారం నాడు ఆయా గ్రామాల సర్పంచులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పి.ఎన్.ఆర్.పేట,బయ్యవరం, ములకలాపల్లి గ్రామాల వైసీపీ నేతలు గొన్నాబత్తుల శివ, మొగలపల్లి వెంకట సత్యనారాయణ, దుబాసి అప్పలనాయుడు, ఊటకూటి శేఖర్,అడపా అప్పల నాయుడుల చేతుల మీదగా ఆయా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నేత శివ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వృద్ధాప్య, వితంతువు పెన్షన్లు రావాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారిని, అంతేకాకుండా రాజకీయంగా వారికి కావలసిన వారికి మాత్రమే పెన్షన్లు మంజూరు చేసేవారిని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మాత్రం అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్లతోపాటు అన్ని రకాల పథకాలను పార్టీలకు అతీతంగా మంజూరు చేసి, వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు అందజేసే విధంగా ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు చక్కని పరిపాలన అందిస్తున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత మొగలపల్లి గణేష్, సచివాలయ సిబ్బంది శిరీష, వాలంటీర్లు రాజా, రవి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 15న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గూగుల్ మీట్ (ఆన్లైన్) ద్వారా వక్తృత్వ పోటీలు

**విజయనగరం:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వశాఖ విజయనగరం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా భారత పార్లమెంటు భవనంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే యువతను ఎంపిక చేసే ప్రక్రియను నెహ్రూ యువ కేంద్ర%శీ% చేపట్టిందని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కె.వెంకట్ ఉజ్వల్ తెలిపారు. విజయనగరం జిల్లా క్షేత్ర స్థాయి ఎంపికను సెప్టెంబరు 15వ తేదీన ఆన్లైన్ ఉదయం 11 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో గాంధీజీ ఆలోచనలు - విశ్వవ్యాప్తంగా దాని ప్రభావం అనే అంశంపై యువతకు జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలను 16వ తేదీన ఆన్లైన్ నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. పోటీలో పాల్గొనే యువత వయస్సు కనీసం 18 ఏళ్లు నిండి 29 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. విజయనగరం జిల్లాకు చెందిన యువతీయువకులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. యువత తమ ప్రసంగాలను హిందీ లేదా ఇంగ్లీషు భాషలో మాత్రమే చెప్పాలని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభచూపించిన యువత రాష్ట్ర స్థాయికి అక్కడ నుంచి జాతీయస్థాయికి ఎంపిక అవుతారని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన యువత అక్టోబరు రెండవ తేదీన పార్లమెంటు భవనంలో జరిగే గాంధీ జయంతోత్సవంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతీయ స్థాయికి వెళ్లిన యువ బృందం భారత ప్రధానినరేంద్ర మోదీని కలుసుకుంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని విజయనగరం జిల్లా యువత వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలు ఆన్లైన్ లింక్ కోసం 7036485273 08922-274471 చరవాణి నెంబరుకు లేదా dyc.vizianagaram@gmail.com మెయిల్ ఐడీ కి సంప్రదించాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కె. వెంకట్ ఉజ్వల్ విజ్ఞప్తి చేశారు.

# నూతన పెన్షన్ అందజేసిన... జడ్పీటీసి రాజు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామంలో నూతనంగా మంజూరైన వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు జడ్పీటిసి మరియు జిల్లాపరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పి ఎస్ రాజు చేతుల మీదుగా గురువారం అందజేశారు.

## పోలీసుల పిల్లలకు కారుణ్య నియామకాల పత్రాలు అందజేసిన ఎస్పీ మురళీ కృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏఎస్సై పి.జగత్ రాయ్, సీలేరు పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి11న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకం లో భాగంగా మృతుని కొడుకు పి.పరశురామ్ కు అల్లూరి సీతారామరజు జిల్లా పోలీసు కార్యాలయం లో టైపిస్ట్ గా నియామకపు ఉత్తర్వులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు.ఏఎస్సై ఎల్.నూకరాజు మంప పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గత ఏడాదిమార్చి 23న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకం లో భాగంగా ఆయన కుమారుడు ఎల్.సతీష్ కు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో టైపిస్ట్ గా నియామకపు ఉత్తర్వులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. కారుణ్య నియామకం క్రింద ప్రభుత్వం

ఇచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని, కష్టపడి పనిచేసి, మీ వృత్తికి, కుటుంబానికి న్యాయం చేయాలని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో అభివృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, పరిపాలన అధికారి బి.శారద, సూపరింటెండెంట్ విజయ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలు మహేంద్ర పాల్గొన్నారు.

# నేరాలకి పాల్పడిన నేరస్తుల గురించిపోలీసులు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసే చెప్పాలి..



నేరాలకు పాల్పడ్డ నిందుతుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత సాధారణంగా మీడియా సమావేశాన్ని నిర్వహిస్తారు.

అయితే ఈ మీడియా సమావేశాలపై పోలీసులు పాటించాల్సిన నిబంధనలపై సుప్రీంకోర్టు పలు వ్యాఖ్యలు చేసింది.

నింబంధల ప్రకారమే క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాలను పోలీసులు ప్రెస్ మీట్లో చెప్పాల్సి ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం తెలిందీ.

క్రిమినల్స్పై చేసే విచారణలు పూర్తికాకముందే.. వెల్లడించేటటువంటి అసమగ్ర విషయలు మీడియా విచారణకు అవకాశాలు కల్పిస్తాయని చెప్పింది. అయితే ఇందులో న్యాయ ప్రక్రియను దారి మళ్లించే అవకాశం కూడా ఉంటుందని తెలిపింది.

అంతేకాదు న్యాయమూర్తుల పనితీరుపైన తీవ్రమైన ప్రభావం చూపుతోందని పేర్కొంది. ఇక నిందితులు, బాధితులు, సాక్షుల హక్కులను భంగం కలిగించే ప్రమాదం కూడా ఉన్నట్లు పేర్కొంది.

అందుకోసమే క్రిమినల్ కేసులు వెల్లడించే విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పింది.

ఇందుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను.. మూడు నెలల్లోగా రూపొందించాలని కేంద్ర హోం శాఖకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే దీని రూపకల్పనపై అన్ని రాష్ట్రాల డీజీపీలు నెల రోజుల్లోపు సూచనలు చేయాలని తెలిపంది. అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్ అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచనలు చేసింది. ఇదిలా ఉండాగా.. 2010లోనే హోంశాఖ మార్గదర్శకాలు వెలువడినట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తెలిపింది. అయితే ఆ కాలానికి, ప్రస్తుత కాలనికి అనేక మార్పులు వచ్చాయని తెలిపింది.

# గ్రంథాలయాలు ఆలోచనలను విస్తృతం చేస్తాయి

## సీబీసీ జాయింట్ డైరక్టర్ పి.రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రంథాలయాలు మన ఆలోచనలను విస్తృతం చేస్తాయని భారత ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) జాయింట్ డైరక్టర్ పి.రత్నాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని ఆయన కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జాయింట్ డైరక్టర్ డాక్టర్ జి.డి.హల్లికేరితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపద, మానసికాభివృద్ధి సొంతం చేసుకోవచ్చని అన్నారు. విజ్ఞానం పెంపొందాలంటే చిన్నతనం నుంచి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదవాలన్నారు. గ్రంథాలయాలు చైతన్యానికి ప్రతీకలుగా, దేశం, సమాజం మేధస్సుకు చిహ్నంగా పరిగణింపబడతాయన్నారు. గ్రంథాల యాలను డిజిటల్కైజ్ చేయడం, పఠన సంస్కృతిని పెంపొందించే లక్ష్యంతో పాఠకులను పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రంథాలయాలు నాగరికతల మధ్య వారధిగా నిలుస్తాయని అన్నారు. ప్రాచీన, మధ్యయుగాల కాలంంలో ఎన్నో దేశాలకు చెందిన ప్రజలు భారత దేశం నుంచి గ్రంథాలు తీసుకువెళ్లి వాటిని అనువదించుకుని విజ్ఞానం పొందారని చెప్పారు. గ్రంథాలయాలు, గ్రంథాలు మానవాళి ఉమ్మడి వారసత్వ సంపదగా నిలుస్తాయన్నారు. అద్భుత గ్రంథాలయాలను గుర్తించేందుకు దేశవ్యాప్తంగా లైబ్రరీ ర్యాంకింగ్ ఫార్మెట్ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వారు చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీజీ-2 కె.శివారెడ్డి, గ్రంథాలయ సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, బి.అప్పలనరసయ్య, జర్నలిస్టులు బుద్ధ మోహన్, పి.మురళి ఎం.కన్నఅప్పారావు, బండి నాయుడు పాల్గొన్నారు.

# ఏయూ అభివృద్ధి సంతోషదాయకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వ విద్యాలయం అభివృద్ధి చెందుతున్న విధానం సంతోషాన్నిస్తోందని అమెరికాలోని యాపిల్ సంస్థ సీనియర్ మేనేజర్ కె.వెంకట రెడ్డి అన్నారు. ఆయన ఏయూను సందర్శించి, వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతన ప్రాజెక్టులను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వివరించారు. యువతను అవిష్కర్తలుగా మలిచే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆ హబ్ స్టార్టప్,ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు ప్రగతిని వీసీ వివరించారు.

## గోషా ఆసుపత్రిలో చికెన్ కర్రీ తో 10 రూపాయలకే భోజనాలు పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సంఘ సేవకులు ముజీద్ ఖాన్ గారి సహకారంతో, శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో పేషంట్ల సహాయకులకు ఈరోజు ప్రత్యేకంగా అన్నం, రసం, వెజ్ కర్రీ, చికెన్ కర్రీ తో 10 రూపాయలకే భోజనాలను పంపిణీ చేశారు. ఈ భోజనాల పట్ల అందరూ కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దాతల సహకారంతో వివేకానంద సంస్థ వారు ప్రతి రోజు పేషంట్ల సహాయకులకు 10 రూపాయలకే భోజనాలు పంపిణీ చేయడం జరుగుతుంది. భోజనాలు వృధా కాకూడదని, సద్వినియోగం అవ్వాలని దేశంతో పది రూపాయలు తీసుకోవడం జరుగుతుందని వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడా. అప్పారావు గారు తెలియజేశారు. దాతలు ముందుకు వచ్చి దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషంట్ల సహాయకులకు భోజనాలు అందించడానికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని అప్పారావు గారు కోరారు. ఈరోజు భోజనాలు పంపిణీ చేస్తున్న మజీద్ ఖాన్ గారికి సంస్థ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భోజనాల పంపిణీ కార్యక్రమంలో ముజీద్ ఖాన్ గారు, సంస్థ సభ్యులు సత్తిబాబు గారు, కనకమహాలక్ష్మి గారు, ఉమాదేవి గారు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో . అప్రూవర్‌గా మారిన రామచంద్ర పిళ్లై




ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఇప్పటికే పలువురిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలకంగా ఉన్న హైదరాబాద్‌కు చెందిన బిజినెస్‌మెన్ అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారారు. ఈ మేరకు సీఆర్పీసీ సెక్షన్ 164 కింద ప్రత్యేక న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చినట్లుగా సమాచారం. ఈ క్రమంలో అరుణ్ నుంచి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు కీలక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది.

అరుణ్ రామచంద్రన్ పిళ్లై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బినామీగా ఈడీ అభియోగం మోపింది. గత మార్చి 7న ఈడీ అధికారులు పిళ్లైని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అంతేకాకుండా పలు దఫాలుగా రామచంద్ర పిళ్లై ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఢిల్లీ లిక్కర్ కేసులో ఆయన అప్రూవర్‌గా మారడం ఆసక్తి రేపుతోంది.

వాస్తవానికి అరుణ్ పిళ్లై అప్రూవర్‌గా మారడం ఇదేం కొత్త కాదు. గతంలో ఒకసారి అప్రూవర్‌గా మారి స్టేట్‌మెంట్ ఇచ్చిన పిళ్లై.. ఆ తర్వాత బలవంతంగా అప్రూవర్ గా మారేలా చేశారంటూ మాట మార్చారు. ఈడీ బలవంతంగా వాంగ్మూలం తీసుకుందని.. అదంతా తప్పంటూ పిళ్లై మళ్లీ కోర్టును ఆశ్రయించారు. అదేసమయంలో ఆ వాంగ్మూలాలను ఉపసంహరించుకోవాలంటూ పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈడీ అధికారులు తన వద్ద బలవంతంగా సంతకం చేయించుకున్నారని.. ఆ పత్రాల్లో తన వాంగ్మూలాలను సమర్పించారని.. అదంతా ఫేక్ అంటూ వివరించారు. అయితే.. తాజాగా పిళ్లై మరోసారి అప్రూవర్‌గా మారి కోర్టులో స్టేట్‌మెంట్ ఇవ్వడం.. సంచలనంగా మారింది.

అయితే, ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఇప్పటి వరకూ అప్రూవర్లుగా మారిన వారిలో ఎక్కువ మంది సౌత్ గ్రూపునకు చెందిన వారే ఉన్నారు. దీనిలో ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఆయన కొడుకు మాగుంట రాఘవ, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, దినేష్ ఆరోరా ఉండగా.. తాజాగా రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఎంపీని కలిసిన గ్రామ వార్డు సచివాల సిబ్బంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు మన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎంవీవి సత్యనారాయణ గారిని మన గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భార్గవ్ సుతేజ్, పి జె గణేష్ కుమార్ మరియు రవికుమార్ కలవడం జరిగింది. ఈరోజు ముఖ్యంగా వార్డు పరిపాలన కార్యదర్శుల సమస్యలు మన ఎంపీకి వివరించడం జరిగింది. దానిలో ముఖ్యం గా పిఓఎస్ మిషన్లో దాదాపుగా 25 సర్వీసులు వార్డ్ పరిపాలన కార్యదర్శి మీద భారం వేసి ఇంటింటికి వెళ్లి వసూలు చేయవలసిందిగా జీవీఎంసీ పరిధిలో ఆదేశాలు జారీ చేయడం జరిగింది దానివలన దాదాపుగా 575 మంది వార్డు పరిపాలన కార్యదర్శులు మీద తీవ్రమైన పని భారం ఉంటుం దని అలాగే ఏమైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే ఆర్థికంగా చాలా తక్కువ స్థాయిలో ఉన్న పరిపాలనా కార్యదర్శి మీద తాను చేయని తప్పుకి ఆర్థిక భారం పడుతుందని గత నెల రోజుల నుండి జీవీఎంసీ ఉన్నతాధికారులకు మరియు మేయర్‌కి విన్నవించడం జరిగిందని ఆరోజు కమిషనర్ అందుబాటులో లేని కారణంగా వార్డు పరిపాలన కార్యదర్శులలు పిలిచి పిఓఎస్ మిషన్లపై వార్డు పరిపాలన కార్యదర్శులు మాట్లాడి ముందుకు వెళ్లామని మేయర్ కూడా తెలియజేశారు అయినా కూడా మేయర్ గారి మాటలను పక్కన పెట్టి ప్రతి జోన్ లో ప్రతి ఒక్క వార్డు పరిపాలన కార్యదర్శిని షో కాజ్ మెమోలు , సస్పెన్షన్ల పేరుతో భయపెట్టి, ఆరోగ్యం బాగోలేక సెలవు కోసం వెళ్ళిన కార్యదర్శులకు తీసుకుంటేనే సెలవు లేకపోతే నీకు ఏమైనా ఇవ్వము అని భయభ్రాంతులకు గురిచేసి పిఓఎస్ మిషన్లను వాళ్లపై బలవంతంగా రుద్దాలి అని చూస్తున్నారని గౌరవ ఎంపి గారికి విన్నవించడం జరిగింది. ఈ ఒక్కరోజు జోన్ 2 పరిధిలో దాదాపు గా 91 మందికి షో కాస్ నోటీస్ ఇవ్వడం జరిగింది కావున ఈ విషయం ఉన్నతాధికారులతో మాట్లాడి మీ మీద పనిభారం లేకుండా చూస్తానని ఎంపీ సానుకూలంగా స్పందించారు.

# గోల్డ్ చైన్ దొంగలించి ఇసుకలో దాచిపెట్టిన దొంగ.... !




స్థానికుల కళ్లు కప్పేందుకు సరికొత్తగా ఆలోచించాడు. చెయిన్ స్నాచింగ్‌కు పాల్పడటమే కాకుండా తప్పించుకునేందుకు వేసిన మాస్టర్ ప్లాన్ బెడిసికొట్టింది. దొంగ కంటే చురుగ్గా ఆలోచించిన స్థానికులు ఎట్టకేలకు చోరున్ని పట్టుకున్నారు. అయితే బాధితురాలు ఫిర్యాదు చేయకపోవడంతో చైన్ తీసుకొని దొంగను వదిలిపెట్టారు. వినడానికే కొంచెం విచిత్రంగా ఉంది కదూ.. కానీ ఈ ఘటన నిజంగా జరిగింది. ఎక్కడో కాదు.. మన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది.

అది తాడేపల్లిలోని సీతానగరం ఏరియా మధ్యాహ్న సమయంలో ఎవరి పనుల్లో వారు చేసుకుంటూ బిజీగా ఉన్నారు. సీతానగరం ఘాట్లకు సమీపంలోని ఓ ఇంటిలో మహిళ వంట చేసుకుంటుంది. ఆమె ఒంటిరిగా ఉందని గ్రహించిన ఓ దొంగ ఇంటిలోకి ప్రవేశించాడు. కూరగాయలు కోసే కత్తితో ఆమెను బెదిరించాడు. మెడలోని బంగారు చైన్ తెంచుకొని అక్కడ నుండి పారిపోయాడు. దొంగ బయటకు రావడంతోనే ఆ మహిళ 'దొంగ.. దొంగ..' అంటూ కేకలు పెట్టింది. దీంతో చుట్టుపక్కల స్థానికులు అప్రమత్తమయ్యారు. దొంగ క్రిష్ణానది వైపు వెళ్లినట్లు గుర్తించారు. స్థానికులు కూడా అతడ్ని పట్టుకునేందుకు నదివైపుగా వెళ్లారు.

అప్పటికే అక్కడున్న వారందరిని 'దొంగను చూశారా' అంటూ ప్రశ్నించారు. అయితే చేపలు పట్టుకొని జీవనం సాగించే పోలకంపాడుకు చెందిన ఏసుబాబు అక్కడ కనిపించాడు. ఇసుకపై పడుకొని ఉన్న ఏసుబాబు వద్దకు వెళ్లిన స్థానికులు 'దొంగను గమనించావా' అంటూ ప్రశ్నించారు. ఏసుబాబు మాత్రం తనకు తెలియదంటూ చెప్పుకొచ్చాడు. అక్కడ చుట్టుపక్కల ఇంకెవ్వరూ కనిపించలేదు. దొంగ అక్కడ నుంచి తప్పించుకునే ప్రసక్తే లేదని భావించిన స్థానికులు.. ఏసుబాబు వైపు పరిశీలనగా చూశారు. చెమటలు కక్కుతున్న శరీరంతో అలసటగా ఉన్నట్లు గుర్తించిన స్థానికులు ఏసుబాబును ఇసుకపై నుంచి లేపారు.

ఏసుబాబు పడుకున్న ప్రదేశంలో వెతకగా ఇసుకలో బంగారు చైన్ కనిపించింది. దీంతో స్థానికులు అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించగా హైదరాబాద్‌కు చెందిన సాయి తనకి చెయిన్ ఇచ్చినట్లు చెప్పాడు. మరి సాయి ఎక్కడున్నాడని ప్రశ్నించగా సమాధానం దాటేశాడు. దీంతో అతనే మహిళను బెదిరించి చైన్ తీసుకెళ్ళినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అయితే ఇక్కడ కథలో అదిరిపోయే ట్విస్ట్ ఒకటి ఉంది. తన చైన్ తాను తీసుకున్నా.. సదరు బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మాత్రం ముందుకు రాలేదు. కంప్లయింట్ ఇవ్వడానికి నిరాకరించింది. కాగా, ఈ కేసులో ఏవిధంగా ముందకెళ్లాలో అని పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

# జిల్లా ప్రధాన కేంద్రంలో ఆర్ఫన్ హెూమ్ సెంటర్ ఏర్పాటు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణం లో రోడ్ల పక్కన ఫుట్పాతులపై,నీడ లేక తమ జీవితాలను వెళ్ల దీస్తూ జీవచ్ఛవాల వలే నివసిస్తున్న అనాధలకు ప్రభుత్వం తక్షణమే " అనాధ ఆదరణ ఆశ్రమము " నిర్మించి వారిని మానవతా దృక్పధము తో ఆదుకోవాలని కోరుతూ సిద్ధార్థ సోషల్ సర్వీసెస్ సెండ్ కల్చర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూష ణము అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి వినతి పత్రం అంద జేసారు. కార్యక్రమం లో బల్లా నాగభూష ణము మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం

భారత దేశము లో గల ప్రతీ పౌరునికి అన్ని సమాన సామాజిక హక్కులు కల్పించడము జరిగిందని అయితే స్వాతంత్ర్యం లభించి 76 సంవత్సరాలు అయినా ఇప్పటికీ మన భారత దేశంలో కూడు,గూడు,నీడ లేక రోడ్లపై,మురికి కాలువల ప్రక్కపుట్ పాత్ ల పైన ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ, చలిలో జీవచ్ఛవాల వలే తమ జీవితాలను వెళ్లదీస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు

ప్రభుత్వం తక్షణమే స్పందించి అనకాపల్లి పట్టణం లో ప్రభుత్వ ఆదరణ ఆశ్రమం (ఆర్ఫాన్ షె ల్టర్ హెూమ్) ను మానవతా దృక్పథం తో నిర్మించాలని తెలియ చేసారు. ఈ విషయమై ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో సంప్రదించి,దీనికి అవసరమయిన నిధులను నా ఎం.పి.నిధులనుండి విడుదల చేసి వీలైనంత త్వరలో ఈ ప్రభుత్వ ఆదరణ ఆశ్రమం నిర్మించటానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని బల్లా నాగభూష ణము తెలియ చేసారు..

ఈ కార్యక్రమం లో సంస్థ, ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా,కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వర రావు,పట్నాల కృష్ణ మోహన్,మరియు పొట్టి శ్రీరాములు సంస్థ అధ్యక్షులు పిరాట్ల నరసింహ మూర్తి పాల్గొన్నారు.

# సీతమ్మధార మండల స్థాయి జేకేసి వాయిదా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిర్దేశిత ప్రణాళిక ప్రకారం రేపు ( సెప్టెంబర్ 15 న) సీతమ్మధార లో జరుగనున్న మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం వాయిదా పడిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. రేపు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు విశాఖ పర్యటన ( ట్రాన్సిట్ హాల్ట్ ) కార్యక్రమం ఉన్నందున సీతమ్మధార మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" వాయిదా పడిందని కలెక్టర్ తెలియజేశారు.

తదుపరి జరుగు తేదీని ప్రకటిస్తామని చెప్పారు.

# పర్యావరణ పరిరక్షణ ద్వారా పుడమి భద్రంగా ఉంటుంది



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల జోలికి పోకుండా మట్టి ప్రతిమలను పూజించాలని డిప్యూటీ సియం ముత్యాలనాయుడు తెలిపారు. భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన మట్టి వినాయక విగ్రహాలను తారువ లోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో మంత్రి బూడి ముత్యాలనాయుడుకి అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ద్వారా పుడమి భద్రంగా ఉంటుందని అందుకు అందరు కృషి చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని అన్ని చోట్ల వాతావరణ పరిరక్షణ చర్యలు తీసుకోవాలని, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ గత పది సంవత్సరాల వేలాదిగా మట్టి ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం పట్ల డిప్యూటీ సిఎం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గౌరీపట్నపు మహేష్ కుమార్, పేలూరి కృపారావు, కొప్పాక రాంకీ, పెద్దపాటి నాగరాజు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

- 16 నుంచి ఇంటింటి సర్వే
- 30 నుంచి ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలు
- గ్రామాల్లోకి స్పెషలిస్టు వైద్య సేవలు

**విజయనగరం:** ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా మరో వినూత్న కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వం నేటినుంచి శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే వైద్యారోగ్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులతో వైద్యాన్ని ప్రజలకు చేరువచేసిన ప్రభుత్వం, జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో స్పెషలిస్టు సేవలను గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తోంది. పేద ప్రజలకు సంజీవని లాంటి ఈ సరికొత్త కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది.

**నేటినుంచి జగనన్న ఆరోగ్య సురక్ష**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఈ రోజునుంచి ప్రారంభం కానుంది. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహ సారథులు ముందుగా ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆశిస్తున్న లక్ష్యాలను వివరిస్తారు. ప్రతీఒక్కరూ తప్పనిసరిగా ఈ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తారు. రేపటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుంది. దీనిలో భాగంగా ప్రతీ సచివాలయం పరిధిలో రెండు బృందాలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహిస్తాయి.

**16 నుంచి ఇంటింటి సర్వే**

ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొనేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఎఎన్ఎం, సిహెచ్ఓ, ఆశా, వలంటీర్‌లు ముగ్గురు చొప్పున బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారు. పట్టణ ప్రాంతంలో నర్సింగ్ విద్యార్థులను కూడా సర్వేకి వినియోగిస్తారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్య స్థితిగతులను జగనన్న ఆరోగ్య సురక్ష యాప్‌లో నమోదు చేస్తారు. అక్కడే బిపి, షుగర్, యూరిన్, హిమోగ్లోబిన్, కళ్లె, డెంగ్యూ, మలేరియా జ్వరాలు, చర్మంపై దీర్ఘకాలిక మచ్చలు తదితర ఏడు రకాల పరీక్షలను నిర్వహిస్తారు. వాటి వివరాలను యాప్‌లో నమోదు చేసి, హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తారు. ఆ యాప్ లో నమోదు చేసిన వివరాల ఆధారంగా, వైద్యం అవసరమైన వారికి కేస్ షీట్ తయారవుతుంది. వారికి టోకెన్ నంబరు కూడా కేటాయించబడుతుంది. దాని ఆధారంగానే ఈ తరువాత దశలో వైద్యం అందించబడుతుంది.

**ఆరోగ్యశ్రీ పై అవగాహన**

ఇంటింటి సర్వే సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తారు. ఈ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 1050 వ్యాధులు మాత్రమే ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని 3120కి పెంచింది. ఈ వ్యాధుల గురించి, వాటికి వైద్యం చేసుకొనే విధానం, శస్త్రచికిత్సలు, ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు, వారి అందించాల్సిన సేవలు గురించి వివరిస్తారు. ఏ రకమైన సేవలకు ఏ ఆసుపత్రికి వెళ్లాల్సిందీ, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆవిష్కరించిన ఆరోగ్యశ్రీ బ్రోచర్, ఆరోగ్య సురక్ష బ్రోచర్ లను ఇంటింటికీ పంపిణీ చేస్తారు.

**30 నుంచి వైద్య శిబిరాలు**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 నుంచి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తారు. ప్రతీ వెల్‌నెస్ సెంటర్, పిహెచ్‌సి, అర్బన్ పిహెచ్‌సి పరిధిలో ఒక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారు. ఈ శిబిరంలో ఇద్దరు పిహెచ్‌సి డాక్టర్లతోపాటు, ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు ఉంటారు. దీనికోసం 99 మంది పిహెచ్‌సి డాక్టర్లతోపాటు, ప్రభుత్వ, ప్రయివేటు స్పెషలిస్టు డాక్టర్లను వినియోగించుకుంటారు. స్పెషలిస్టు డాక్టర్లలో తప్పనిసరిగా ఒక గైనకాలజిస్టు లేదా చిన్నపిల్లల వైద్య నిపుణులు ఉంటారు. దీనికోసం సిహెచ్‌సిల్లోని స్పెషలిస్టు వైద్యులు, నేషనల్ హెల్త్‌మిషన్ స్పెషలిస్టు వైద్యులు 15 మందితోపాటు, ఆరోగ్యశ్రీ గుర్తింపు ఉన్న ప్రయివేటు ఆసుపత్రుల్లోని 54 మంది స్పెషలిస్టు డాక్టర్ల సేవలను కూడా వినియోగించుకుంటారు. అంతకుముందే తయారైన కేస్ షీట్ ఆధారంగా, వారికి కేటాయించబడ్డ టోకెన్ నంబరును బట్టి, వారిని స్పెషలిస్టుల దగ్గరకు ఆయా పిహెచ్‌సిల వైద్యులు రిఫర్ చేస్తారు. అవసరమైన మందులను, పౌష్టికాహారం, కళ్లద్దాలను వైద్య శిబిరాల ప్రారంభానికి మూడు రోజుల ముందు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

**నాలుగు దశలుగా జగనన్న ఆరోగ్య సురక్ష**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నాలుగు దశలుగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో ఇంటింటి సర్వే, రెండో దశలో వైద్య బృందాల ఏర్పాటు, మూడో దశ క్రింద ఓరియంటేషన్ కార్యక్రమం, నాలుగో దశలో వైద్య శిబిరాలను నిర్వహించాలని ప్రణాళిక రూపొందించారు. జిల్లాలోని 482 విలేజ్ హెల్త్ క్లీనిక్కులు, 50 పిహెచ్‌సిలు, 18 అర్బన్ పిహెచ్‌సిల పరిధిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తారు. ఐదో దశ క్రింద వ్యాధి గ్రస్తులకు హేండ్ హెూల్డింగ్ పద్దతిలో ఆయా పిహెచ్‌సి వైద్యుల పర్యవేక్షణలో నిరంతర వైద్య సహాయం, మందులు అందించేవిధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు.

**సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు పరస్పర సమన్వయంతో, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో గురువారం ఉదయం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం లక్ష్యాన్ని వివరించారు. పటిష్టమైన ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా గర్భిణలు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటి సర్వేలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, బడికి వెళ్లే విద్యార్థుల ఆరోగ్య వివరాలను సేకరించాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్నవారు, సుగర్, బిపి లాంటి జీవన శైలి వ్యాధిగ్రస్తుల వివరాలు ఇప్పటికే సిద్దంగా ఉన్నాయని, ఆ విరాలను సర్వే బృందాలకు ముందుగానే అందజేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, వారికి కావాల్సిన సేవలను అందించి, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# సాగునీటి పారుదల పటిష్టం చేయాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో సాగునీటిపారుదల వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ, నీటిపారుదల సలహా మండళ్ళ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటలకు ప్రాణాధారమైన నీటిని ఒడిసిపట్టే డ్యాములు, గ్రోయిన్లు పొలాలకు అందించే కాలువల నిర్వహణ పటిష్టంగా ఉంచాలన్నారు. అందుబాటులో ఉన్న నిధులే కాకుండా సామాజిక బాధ్యతా నిధులు గత నిధులు, ఎంపీ లాడ్స్, జిల్లా పరిషత్ నిధులు మొదలైన వాటి నుంచి సేకరించాలని ఆదేశించారు. వర్షపాతం, రిజర్వాయర్లలో నీటి లభ్యత రానున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకొని శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు సరి అయిన దిశానిర్దేశం చేయాలన్నారు. పాయకరావుపేట నక్కపల్లి ఎస్ రాయవరం రాంబిల్లి మండలాల్లో తక్కువ సాగు జరగడంపై వ్యవసాయ నీటిపారుదల శాఖలు కలసి మండల స్థాయిలో రైతు సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కలిగొట్ల మంగళాపురం గ్రోయిన్ పూర్తిగా పాడైనందున సుమారు 1000 ఎకరాల వరకు పంటల సాగు మెరిసిపోయిందని, వీటి మరమ్మతులకు ఎంపీ లాడ్స్ నిధులనుండి రూ. 40 లక్షలు ఎంపీ డాక్టర్ సత్యవతి ఇస్తున్నారని తెలిపారు. అదేవిధంగా లక్ష్మీపురం, పిఎస్ పేట గోయిన్లను కూడా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ వర్షాభావం ఉన్న మండలాల్లో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. వర్షపాతం అనుసరించి ఆయా భూములలో ఏ ఏ పంటలు వేయాలో రైతులకు సూచించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 50 శాతం భూమి సాగైందని, ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో 80 శాతం వరకు సాగు జరగవచ్చునని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల అధికారి త్రినాధమ్మ, డిపిఓ జి రామారావు, ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, డి ఆర్ డి ఎ పి డి లక్ష్మీపతి అధికారులు వ్యవసాయ సలహా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత అక్రమ అరెస్టుకు నిరసనగా కాగడాల ప్రదర్శన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ నారా చంద్రబాబు నాయుడును జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులతో జైలుకు తరలించి శునకానందం పొందుతూ ప్రజాక్షేత్రంలోకి చంద్రబాబును రానివ్వకుండా సుమారు11కేసులు పెట్టి ఒక్కొక్క కేసు నుండి చంద్రబాబును బయటికి వచ్చిన వెంటనే మరల అరెస్టులు చేసి జైలుకు పంపే దురుద్దేశంతో డీఐజీ, సిఐడి అధికారులతో కలిసి జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వర్ రావు జగన్ రెడ్డి కుతంత్రాలకు నిరసనగా చిన నాలుగు రోడ్లు జంక్షన్ నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు కాగడాల ప్రదర్శనతో నిరసన చేపట్టామనితెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో 279 కోట్లు అక్రమంగా తరలించారనిసిఐడి అధికారులు చెప్తున్నా విషయాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని, సిమెన్స్ ఎటువంటి ఒప్పందాలు జరగలేదని వైసీపీ సోషల్ మీడియా అబద్ధపు పోస్టులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 40 కేంద్రాలు రాష్ట్రంలో ఇప్పటికీ నడుస్తున్నాయని జేఎన్టీయూ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ ఎప్పటికీ స్కిల్ డెవలప్మెంట్ సీమెన్స్ పేరుతో కేంద్రాలు నడుస్తున్నాయని ఇవి సిఐడి కళ్ళకు కనపడలేదా అని నాగ జగదీష్ ప్రశ్నించారు. అలాగే డిజైన్ టెక్ ఎండి కన్వెల్కర్ ప్రభుత్వంతో ఒప్పందం చేస్తున్న 371 కోట్లకు ఇన్వాయిసులు ఉన్నాయని, ప్రభుత్వం ఖర్చులు వివరాల్లో కాగ్ తనిఖీల్లో ఫీల్ డెవలప్మెంట్ లో ఎటువంటి అవకతవకలు జరగలేదని ఖర్చులను కాగామోదించిందన్న విషయము సిఐడి అధికారులకు తెలియకపోవడం ఎంతగా ఉందని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఐఏఎస్ అధికారులు ఈ కార్పొరేషన్ కి ఆమోదాన్ని తెలిపిన అజయ్ కల్లాం రెడ్డిని డబ్బులు విడుదల చేసిన ప్రేమ్ చంద్రారెడ్డిని కనీసం వారిని విచారణ చేయకుండా సిఐడి అధికారులు కేసులు నమోద చేసిందని, చంద్రబాబుపై అక్రముగా అన్యాయంగా కక్ష సాధింపు చర్యలతోటే జగన్ రెడ్డి పోలీసు యంత్రాంగం అధికారులు కుమ్మకు అయ్యారని, ఈ రాష్ట్రానికి హోం శాఖ మంత్రి ఉన్నట్లు ప్రజలకు తెలియదని, తగుదునమ్మ నేను హోం మంత్రిని అని చంద్రబాబు అరెస్టును సమర్థిస్తూ మాట్లాడడం వింతగా ఉందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా డీఐజీ నియంతృత పోకడలకు వివరిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వీటిపై ఒక్కరోజు కూడా తానేటి అనిత పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారా? అని నాగ జగదీష్ ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ కేసులపై నిరంతరము పోరాటం చేస్తామని జగన్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు బొలిశెట్టి శ్రీనివాసరావు కోట్ని రామకృష్ణ కడిమిశెట్టి నరసింహారావు కుప్పిలి జగన్ మల్ల శివన్నారాయణ మల్ల గణేష్ పొలిమేర నాయుడు కుంద్రపు రామనాయుడు అండి బోయిన శేషు దూలం ప్రసాద్ జనసేన నాయకులు దూలం గోపి తాడి రామకృష్ణ, మల్ల శీను, కసిరెడ్డి కొండలరావు, మహిళా నాయకులు కాయల ప్రసన్నలక్ష్మి కోట్ని ఉమా బీశెట్టి హేమ కొణతాల రత్నకుమారి వేదుల సూర్యప్రభ శంకర్ల పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# జె.కె హై స్కూల్ లో హిందీ భాషా దినోత్సవం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంవిపి కాలనీ జె.కె.హైస్కూల్ లో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.హిందీ బాషా గొప్ప తనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని , భాష పై పట్టు సాధించాలని జవహర్ లాల్ నెహ్రూ 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ బాషా దినోత్సవంగా ప్రకటించారని జె. కె. హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పద్యములు , కవితలు , సామెతలు , పొడుపు కథలు పాటలు , నృత్యా లతో అలరించారు. 6వ తరగతి నుండి దిషిత , సాత్విక్ , చేతన్ ఆనంద్ కవితలు , పద్యాలు వినిపించారు.7వ తరగతి నుండి దేవిశ్రీ , భార్గవి , శ్రుతి బృందం నృత్యాలతో అలరించారు.8వ తరగతి నుండి జశ్వంత , మనిదీప్ పొడుపు కథలను హిందీ భాష లో ప్రయోగించారు. హన్షిణి బృందం హిందీ భాష ద్వారా ఒక చక్కని సందేశాన్ని అందించారు . 9వ తరగతి నుండి నవీన్, వినయ్ పాటలు పాడారు. 10వ తరగతి నుండి ఉద్వైత హిందీ భాష ఔనత్యా న్ని చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో 9వ తరగతి మార్టిన్ జోన్స్ వ్యాఖ్యాతగా బాగా వ్యవహరించాడు.

ఈకార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయిని ఎస్ .పద్మ, ఉపాధ్యాయులు కె. లక్ష్మణ్ , జ్యోతి , కె.అనిల్ కుమార్ , ఏ . సత్యశ్రీ, ఎ న్ . కృష్ణకుమారి, టి.సాయికుమార్ పాల్గొన్నారు .

# నూకాంబిక ఆలయం నుండి ప్రారంభించిన మట్టి గణపతుల పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినాయక చవితి సందర్భంగా ఈనెల 18వ తేదీ భక్తులకు, ప్రజలకు మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేసే ప్రచారంలో భాగంగా సామూహిక వినాయక నిమ్మజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపకులు ఆడారి కుమార్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత, అనకాపల్లి శ్రీ నూకాంబిక దేవస్థానం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ,ఈవో బండారు.ప్రసాద్ లు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని, మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణం గా మట్టి గణపతులనే పూజించాలని, వినాయక అనుపు రోజున కమిటీ కోరిక మీకు మంత్రి గుడివాడ అమరనాథ్ ఆదేశాలతో శారదానది ఒడ్డున పకడ్బందీగా రక్షణ ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ , ఈవో ని శ్రీ వినాయక సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, ధర్మకర్తలు ఆడారి ఉమా శ్రీనివాసరావు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, కొండూరి రవీంద్రనాథ్, వైస్సార్సీపీ నాయకులు వేగి త్రినాధ్,పిల్లా రాజు, సామూహిక వినాయక కమిటీ ప్రతినిధులు పి సోమశేఖర్ పట్నాయక్, తాటికొండ శ్రీకాంత్ ,రేబాక మధు,పెంటకోట వరప్రసాద్,కొడుకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు చేతుల మీదగా గురువారం ఉద్యోగులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు పర్యావరణహితమైన వినాయక చవితి చేసుకునేందుకు వారి వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా స్వాతి ప్రమోటర్ చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆర్ మూర్తి ఆధ్వర్యంలో జివిఎంసి ఉద్యోగులకు 2000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారని తెలిపారు. అలాగే నగరంలో దాదాపు 20 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తారని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పిఓపితో తయారు చేసిన వినాయక ప్రతిమలను వాడరాదని, మట్టి విత్తనాలతో తయారు చేసే వినాయక ప్రతిమలను వాడాలని అదనపు కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ జివిఎంసి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9 జిల్లాల్లో 50 పడకల 'క్రిటికల్ కేర్ బ్లాక్‌ల'కు శంకుస్థాపన

(ద.మ. రైల్వే): గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్‌లో సుమారు రూ.6,350 కోట్ల విలువైన పలు రైలు ప్రాజెక్టులను ఈరోజు జాతికి అంకితం చేశారు . చత్తీస్‌గఢ్‌లోని 9 జిల్లాల్లో 50 పడకల 'క్రిటికల్ కేర్ బ్లాక్‌ల'కు ఆయన శంకుస్థాపన చేశారు మరియు వ్యాధిగ్రస్తులైన 1 లక్ష మందికి సికిల్ సెల్ కౌన్సెలింగ్ కార్డులను పంపిణీ చేశారు. రైల్వే ప్రాజెక్టులలో ఛత్తీస్‌గఢ్ తూర్పు రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-1, చంపా నుండి జమ్గా మధ్య 3వ రైలు మార్గం, పెండ్రా రోడ్ నుండి అనుప్పూర్ మధ్య 3వ రైలు మార్గం మరియు తలైపల్లి కోల్ మైన్‌ను ఎన్‌టిపిసి లారా సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌కి కలిపే ఎమ్ జీ ఆర్ (మెర్రీ-గో-రౌండ్) వ్యవస్థ ఉన్నాయి.



సభలో ప్రసంగించిన ప్రధాన మంత్రి, రాష్ట్రంలో రూ.6,400 కోట్ల కంటే అధిక విలువైన రైల్వే ప్రాజెక్టులను ఆవిష్కరిస్తున్నందున ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి పథకంలో గణనీయమైన ముందడుగు వేస్తోందని వ్యాఖ్యానించారు. ఇంధన ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించేందుకు మరియు రాష్ట్ర ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మెరుగుపరచడానికి ఈ రోజు వివిధ కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడుతున్నాయని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ కౌన్సెలింగ్ కార్డుల పంపిణీని గురించి ఆయన ప్రస్తావించారు.

ఆధునిక అభివృద్ధి వేగాన్ని మరియు సాంఘిక సంక్షేమం యొక్క భారతీయ నమూనాను ప్రపంచం మొత్తం చూడటమే కాకుండా ప్రశంసలు కురిపిస్తోందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలో జరిగిన G20 సదస్సు సందర్భంగా ప్రపంచ నాయకులకు ఆతిథ్యం ఇచ్చిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భముగా గుర్తు చేసుకున్నారు మరియు భారతదేశం యొక్క అభివృద్ధి మరియు సాంఘిక సంక్షేమం యొక్క నమూనా పట్ల వారు ఎంతగానో ఆకర్షితులైనారాని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించినందుకు దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు ప్రతి ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందని ప్రధాన మంత్రి ప్రశంసించారు. "ఛత్తీస్‌గఢ్ మరియు రాయ్‌గఢ్‌లోని ఈ ప్రాంతం కూడా దీనికి సాక్ష్యంగా ఉంది", ఈ సంధర్భంగా పౌరులను అభినందిస్తూ ప్రధాన మంత్రి అన్నారు.

"ఛత్తీస్‌గఢ్ దేశ అభివృద్ధికి శక్తి కేంద్రంగా ఉంది", ఈ శక్తి కేంద్రాలు పూర్తి శక్తితో పని చేస్తేనే దేశం ముందుకు సాగుతుందని ప్రధాని పేర్కొన్నారు. గత 9 సంవత్సరాలలో, ఛత్తీస్‌గఢ్ బహుముఖ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందని, ఆ దృక్పథం మరియు ఆ విధానాల ఫలితాలను ఈ రోజు ఇక్కడ చూడగలమని ప్రధాన మంత్రి అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతి రంగంలోనూ భారీ పథకాలు అమలు చేస్తోందని, కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. విశాఖపట్నం నుండి రాయ్‌పూర్ ఎకనామిక్ కారిడార్ మరియు రాయ్‌పూర్ నుండి ధన్‌బాద్ ఎకనామిక్ కారిడార్ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడానికి జూలైలో రాయ్‌పూర్‌లో పర్యటించిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భముగా గుర్తు చేసుకున్నారు . రాష్ట్రానికి అందించిన వివిధ ముఖ్యమైన జాతీయ రహదారులను కూడా ఆయన ప్రస్తావించారు. "ఈరోజు, ఛత్తీస్‌గఢ్ రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం వ్రాయబడుతోంది", మెరుగైన రైలు నెట్‌వర్క్ ద్వారా జార్సుగూడలో రద్దీ నియంత్రించబడుతుంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు . బిలాస్‌పూర్ - ముంబై రైలు మార్గంలోని బిలాస్‌పూర్ విభాగం . అదేవిధంగా ప్రారంభమవుతున్న ఇతర రైల్వే లైన్లు, నిర్మిస్తున్న రైల్ కారిడార్లు ఛత్తీస్‌గఢ్ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. ఈ మార్గాలు పూర్తయితే ఛత్తీస్‌గఢ్ ప్రజలకు సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఈ ప్రాంతంలో కొత్త ఉపాధి మరియు ఆదాయ అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆయన అన్నారు.

బొగ్గు క్షేత్రాల నుండి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా ఖర్చు మరియు సమయం తగ్గుతుందని ప్రధాన మంత్రి తెలియజేశారు. తక్కువ ఖర్చుతో గరిష్ట విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు, పిట్ హెడ్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా ప్రభుత్వం నిర్మిస్తోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. తాల్లాయిపల్లి మైన్‌ను అనుసంధానం చేసేందుకు 65 కి.మీ మేర మెర్రీ-గో-రౌండ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని కూడా ఆయన ప్రస్తావించారు మరియు దేశంలో ఇటువంటి ప్రాజెక్టుల సంఖ్య పెరుగుతుందని, రాబోయే కాలంలో ఛత్తీసగఢ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనం పొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రేణుకా సింగ్ సరుత, ఛత్తీసగఢ్ ఉప ముఖ్యమంత్రి టిఎస్ సింగ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు రాణించాలి-జెడ్పిటిసి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఉద్యోగం పొందేందుకు అవకాశముందని జెడ్పిటిసి సభ్యురాలు సేనాపతి సంధ్యారాణి అన్నారు.గురువారం నాడు స్థానిక కొత్త పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె వాలీబాల్ ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ జాతీయస్థాయి వరకు క్రీడల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు సేనాపతి రాము,దూది నర్సింహ మూర్తి, పిఎమ్సి చైర్మన్ చంద్రకళ, హెచ్.ఎం. వై.వి రమణ, బి.వి.ఎస్.సాయిబాబా, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరావు, సూర్యప్రకాశ్, షబ్బీర్, శారద, సూర్యప్రభ, వరహాలమ్మ,ఇందిర, అప్పలరాజు, మూర్తి క్రీడలను పర్యవేక్షించారు.

# ఘనంగా అన్న సమారాధన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలులో భాగంగా స్థానిక నర్సింగ రావు పేట దుర్గా లాడ్జి వీధి లో సంఘ సేవకుడు కాండ్రేగుల శ్రీరామ్ సహకారంతో అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. . ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కోన రామకృష్ణ ప్రసాదుల లక్ష్మణ్. సూర్య. సాయికుమార్. సంతోష్. హేమంత్. ఎస్ కే భాష. చింతా రాంజీ. కోన సింహాచలం. పల్లా నాగేశ్వరరావు. గొంప మహేష్. బుద్ధ గంగాధర్. కుప్పల సాయికుమార్. దివాకర్ రేవంత్. కోన వాసు. పాల్గొన్నారు

# రామ్ కి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.. సిఐటియు



పరవాడ, (విశాఖ సమాచారమ్): విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆందోళన పరవాడ మండలం తానం గ్రామంలో మంచినీటి ట్యాంక్ పక్కనుండి వెళుతున్న కొండగడ్డ లో ఫార్మా పరిశ్రమల వ్యర్ధ రసాయలను రాంకీ యాజమాన్యం సక్రమమైన పద్ధతుల్లో సి ఈటిపికి పెంచకుండా కాలువల్లోకి విడిచి పెట్టడం వలన భారీ ఎత్తున దుర్గంధం వెదజల్లడం మరోవైపు వాటర్ ట్యాంకులకి బోర్లలోకి భూగర్భ జలాలు కాలుష్యం కావడంతో తానం గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీంతో గురువారం తానం సచివాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు అనంతరం సచివాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు రసాయనిక వ్యర్థాలను విడిచిపెట్టిన కొండ గడ్డ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మా సిటీ నుండి నిత్యం సిమ్నిల్ నుండి కాలుష్యం రావడంతో ప్రజలు ఇబ్బంది పడే వారిని కానీ నేడు పూర్తిగా విషర సాయనికి వ్యర్థాలను గడ్డల్లోకి విడిచి పెట్టడంతో భూగర్భ జలాలు నాశనమై ప్రజల ఆరోగ్యాలు నాశనం అవుతాయని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడు తున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సక్రమైన పద్ధతుల్లో వ్యర్థాలను ట్రీట్మెంట్ ప్లాంట్ కి తరలించవలసింది పోయి ఈ విధంగా విడిచి పెట్టడం వల్ల ప్రజల ఆరోగ్యాలు జీవరాసులు తీవ్ర మైన ప్రభావానికి లోనవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు సిఐటియు ఫిర్యాదు చేసిందని ఆయన తెలిపారు వీటిలో నీటి నమూనాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తీసుకొని వెళ్ళారని అన్నారు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న రాంకీ యాజమాన్యం ట్యాంకర్ల ద్వారా రసానికి వ్యర్థాలను తోడిస్తున్నారు రసానికి వ్యర్థాలు రాకుండా చేయకపోతే రాంకీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గని శెట్టి హెచ్చరించారు ఆందోళన విషయం తెలుసుకున్న పిసిబి అధికారులు మరోసారి నీటి నమూనాలను సేకరించారు తానం గ్రామానికి చెందిన మహిళా పోలీస్ సమా చారాన్ని ఉన్నతాధికారులకు సమాచారం తెలియ జేస్తానని అన్నారు ఈ ఆందోళన కార్యక్రమంలో కే బాబు జి శ్రీను కే రమేష్ డి ప్రసాద్ ఎల్ సన్యాసిరావు కే నాగేంద్ర ఆర్ శ్రీను పైలా రామ్ నాయుడు పైల అప్పారావు ఎస్ మధు సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జోన్ లో చేపడుతున్న రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలో బైపాస్ రోడ్డు నుండి వై జంక్షన్, సుంకరమెట్ట జంక్షన్, శారద బ్రిడ్జి, పెరుగు బజార్, రింగ్ రోడ్, నెహ్రూ చౌక్, గుండాల జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాలలో అనకాపల్లి జాయింట్ కలెక్టర్ జాహ్నవితో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ బైపాస్ నుండి వై జంక్షన్ మీదుగా సుంకరమెట్ట జంక్షన్ వరకు చేపడుతున్న 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులతో పాటు సెంట్రల్ లైటింగ్, మీడియం పనులను పరిశీలించారు. అలాగే శారదా బ్రిడ్జి, నెహ్రూ చౌక్, గుండాల జంక్షన్ తదితర ప్రాంతాలలో బీటీ రోడ్లు, కాలువలు, ఫుట్ పాత్ ల పనులను పరిశీలించి అధికారులకు తగుచూచనలు చేశారు. పెరుగు బజార్ లో 50 అడుగుల విస్తరణ పనులు కాలువలు త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రైల్వే స్టేషన్ నుండి కొట్నం వీధి వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమణ, పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీరు చిరంజీవి, ఆర్డీవో ఏ జె చిన్నకృష్ణ, ఏసిపి గంగాధరావ్ ఎస్ ఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేన పొత్తుతో వైకాపా భూస్థాపితం ఖాయం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): టీడీపీ, జనసేన పొత్తుతో రాష్ట్రంలో వైకాపా భూస్థాపితం ఖాయం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గురువారం కసింకోటలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనపై పోరాటానికి పవన్ కళ్యాణ్ టీడీపీతో కలవడం చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. చంద్రబాబు నాయుడి విజన్ ఏమిటో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న తెలుగువారిని అడిగితే తెలుస్తుందని అన్నారు. 2024 ఎన్నికల తరువాత గుడివాడ అమర్నాథ్ చిలక జ్యోతిష్యం చెప్పుకోవాలనీ ఎద్దేవా చేశారు. అభివృద్ధి తప్ప గుడివాడ అమర్నాథ్ అన్ని విషయాలు మాట్లాడుతారాని ఆరోపించారు. ఈ సంధర్భంగా జనసేన నాయకులూ, ఎమ్మార్పీఎస్ మాజీ సైనికుసంఘ్యాలు, సంఘీభావం తెలిపారు.అంతకుముందు భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబు నాయుడు యువతకు స్కిల్ డెవలప్మెంట్ నేర్పిస్తే, జగన్ రెడ్డి కల్తీ మద్యానికి బానిసను చేస్తున్నాడని ఆరోపించారు. 2024 ఎన్నికల తరువాత వైకాపా మంత్రులూ అందరూ చిలక జ్యోతిష్యం చెప్పుకోవాలని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును రాష్ట్రంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారు అని అన్నారు. అంతకుముందు బాబుతో నేను అనే బోర్డుపై సంతకాలు చేసి తమ మద్దతును తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గం వారు ఆనందంగా లేరని అన్నారు. అంతకు ముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరిగిన రిలే నిరాహారదీక్షలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, బొర్రా నాగరాజు, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాస రావు, మళ్ళ సురేంద్ర,మాజీ ఎంపీపీలు కుంద్రాపు రాము నాయుడు, మాజీ ఎంపీపీలు పెంటకోట సుబ్బ లక్ష్మి- రాము, పంచదార్ల లక్ష్మి- సూరిబాబు,వేగి గోపీకృష్ణ, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, సబ్బవరపు గణేష్,జనసేన నాయకులూ దూలం గోపీ, పావాడ కామరాజు, తాడి రామకృష్ణ, శ్రీరామదాసు గోవిందరావు, జగన్నాథ్ సురేశ్, సిద్ది రెడ్డి సూర్య నారాయణ, తాకాశి కృష్ణ, మళ్ళ లోవ కృష్ణ, వేగి సాయి, పచ్చికూర రాము, మజ్జి నిరంజన్ కుమార్, షేక్ బాబర్, తదితరుల పాల్గొన్నారు.

# శాంతి పార్క్ వసంత గృహాల అభివృద్ధికి 55 లక్షలు నిధులు విడుదల చేసిన ఎంపీ సత్యవతి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వసతిగృహాలుఉద్యాన వనాల అభివృద్ధికి 55 లక్షల రూపాయలు విడుదల చేస్తున్నట్లు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టివెంకట సత్యవతి ప్రకటించారు. తన నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటిజానకి రామరాజు, జిల్లా నాయకులు డాక్టర్ కాంద్రేగులవిష్ణుమూర్తి తదితరులతో కలిసి ఆమె మాట్లాడారు. తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి 82 వ వార్డు పరిధి లో ఉన్న బీసీ విద్యార్థుల వసతి గృహానికి 15 లక్షల రూపాయలు, ఎస్ సీ విద్యార్థుల వసతి గృహానికి 20లక్షలరూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. అలాగే 82 వ వార్డు పరిధిలోని శారదానది ఒడ్డున ఉన్న శాంతి పార్క్ అభివృద్ధి పనులకు 20లక్షల రూపాయలు విడుదల చేశామని వివరించారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆమె వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ తాను, 82వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి మందపాటి సునీత ల విజ్ఞప్తి మేరకు నిధులు విడుదల చేసిన పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి మంత్రి అమర్నాథ్కు ధన్యవాదాలు తెలిపారు బీసీ, యస్ సీ వసతి గృహాలు82వ వార్డు పరిధిలో ఉన్నప్పటికీ వీటిలో అనకాపల్లి పట్టణంలో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పేద విద్యార్థులు నివసిస్తూ చదువుకుంటున్నారన్నారు.అలాగే శాంతి పార్కు 82 వ వార్డు పరిధిలో ఉన్నప్పటికీ అనకాపల్లి పట్టణంతో సహా సమీపంలో పలు గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరాన్ని అందిస్తుందన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పై ప్రజలు నుండి విశేష స్పందన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గం 28వ వార్డు ఊటగెడ్డ -2సచివాలయం 21086167 ప్రాంతంలో విశాఖ ఎంపి,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎం వివి సత్యనారాయణ,వార్డ్ వైసీపీ ఇంఛార్జి పల్లా దుర్గారావు తో కలిసి రాంనగర్ బజార్, రెడ్నం గార్డెన్స్, ఊట గెడ్డ -2 ప్రాంతాలలో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో గత నాలుగేళ్లలో ప్రజలకు పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశారని పేర్కొన్నారు. 2024 ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రములో జీవీఎంసీ అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్కే బీచ్ లో "సైక్లతాన్" విజయవంతం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇండియన్ స్వచ్ఛత లీక్ కార్యక్రమంలో భాగంగా జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ ఆదేశాల మేరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ప్రతిష్టాత్మకంగా "ఇకో వైజాగ్ టీం" పేరుతో ఇండియన్ స్వచ్ఛత లీగ్ సైక్లతాన్ కార్యక్రమం జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు గురువారం ఆర్కే బీచ్ నుండి రుషికొండ వరకు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి చేపడుతున్న ఇకో వైజాగ్ కార్యక్రమంలో భాగంగా నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఆర్కే బీచ్ నుండి ఋషికొండ వరకు సైక్లతాన్ నిర్వహించడం జరిగిందన్నారు. జివిఎంసి ద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ నిర్మూలన తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు జివిఎంసి ప్రయత్నిస్తుందని అందుకు అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ను విడనాడి ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని సూచించారు. సువిశాలమైన విశాఖ నగర అందాలను తిలకించేందుకు ఎంతో మంది సందర్శకులు, పర్యాటకులు వస్తారని వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే బాధ్యత మనదేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగర పరిశుభ్రతకు కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జివిఎంసి అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776